

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

పేజీలు 14


# పేదరాలి భూమి మాయం

- మూడు శాఖల మాయ జాలం
- ప్రధాన పాత్రలో వీఆర్వో..
- రింగ్ మాస్టర్‌లా వ్యవహరించిన శ్రీను అనే భూ కబ్జాదారుడు, డాక్యుమెంట్ రైటర్..
- బోరుమంటున్న పేద కుటుంబం..

**చిత్తూర్‌బ్యూరో మేజర్ న్యూస్:** తరతరాలుగా పట్టాను కలిగి తమ ఆధీనంలో ఉండి పండించుచున్న పేద కుటుంబానికి చెందిన భూమిని మూడు శాఖలకు సంబంధించిన వారితో కుమ్మక్కై ఓ భూ బకాసురుడు గద్దలా వచ్చి బినామీ పత్రాలను సృష్టించి తన్నుకు పోయిన సంఘటన పెద్దపంజాణి మండలం ఓబులాపురం గ్రామం, వెలగటూరు పంచాయతీలో చోటుచేసుకుంది. తమ ఆధీనంలో ఉన్న భూమిని వారసత్వ పరంగా తమ పేరుపై మార్పు చేయాలని భావించి రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లిన పేద కుటుంబానికి పెద్ద షాక్ తగిలింది. తమ భూమిని ఓ భూబకాసురుడు తన భార్య పేరుతో తప్పుడు పత్రాలను సృష్టించి కబ్జా చేశాడని తెలుసుకొని బోరుమని ఏడుస్తూ తాసిల్దార్ కార్యాలయం వెంబడి తిరుగుతూ తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈ పేద కుటుంబానికి సంబంధించిన భూ కబ్జా గురించి ఆ బాధితుల కథనం కన్నీటిని రప్పిస్తోంది. చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం ఓబులాపురం గ్రామం వెలగటూరు పంచాయతీలో నివాసం ఉంటున్న రాముడు అనే రైతు తమ కుటుంబ వారసత్వంగా సంక్రమించిన 3.63 సెంట్లు భూమిలో మిగతా 5లో..





## కన్నుల పండువగా పోలేరమ్మ జాతర

### లక్షలాది మంది భక్తుల మధ్య పోలేరమ్మ నగరోత్సవం

జై పోలేరి...జై జై పోలేరి అనే కిలారింపులతో లక్షలాది మంది మధ్య భక్తుల మధ్య పోలేరమ్మ అమ్మవారి ఉత్సవ శోభయాత్ర కన్నుల పండువగా సాగింది. దివ్యాభరణాలతో ముస్తాబైన పోలేరమ్మ బుధవారం రాత్రి అత్తగారిల్లు అయిన చాకలింటి నుంచి ప్రత్యేకంగా పూలతో అలంకరించిన రధంపై ఆసాదుల తప్పెట్ల నడుమ ఊరేగింపుగా ప్రధాన ఆలయం వద్దకు పోలేరమ్మ బయల్దేరారు.

## తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్‌గా నైనార్ మహేష్‌యాదవ్



- 11 మందితో చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు
- పాలకమండలిలో ఎమ్మెల్యే అనుచరులకే పెద్దపేట
- టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ సిఫారసు చేసిన వారికి మొండి చేయి
- అసంతృప్తిలో టిడిపి ఆశావహులు
- ఎమ్మెల్యేకి విధేయత చూపిన మహేష్ యాదవ్‌కు చైర్మన్ పీఠం

4లో..

## రైతు క్షేమమే ప్రభుత్వ లక్ష్యం..



సన్మాన సభలో ఎమ్మెల్యే విజయశ్రీ..

2లో..



- మహిళా సిబ్బంది పై లైంగిక వేధింపులు..
- వయసు మళ్లినా నేటికీ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వైనం..
- అవినీతి అక్రమాలకు సైతం కేరాఫ్ కీచకుడే..
- విధులు నిర్వహించిన ప్రతి చోట షాకింగ్ ఫిర్యాదులే..

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో కీచక ఉద్యోగి

**చిత్తూరు బ్యూరో మేజర్ న్యూస్:** అతనొక వయసు మళ్లిన ప్రభుత్వ ఉద్యోగి విధులు నిర్వహిస్తున్న శాఖ వైద్య ఆరోగ్యశాఖ ఇతగాడు విధులు నిర్వహించిన ప్రతి చోట రిమార్కులే రిమార్కులు... ఒక్కచోట కూడా రిమార్కులు లేకుండా అక్రమాలకు పాల్పడకుండా విధులు నిర్వహించిన పాపాన పోలేదు. అలాంటి ఉద్యోగి ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఓ కీలక విభాగంలో విధులు నిర్వహిస్తూ తన కింద పనిచేస్తున్న కొంతమంది మహిళ ఉద్యోగులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు వేధింపులకు గురి అవుతున్న కొంతమంది మహిళా సిబ్బంది చెబుతున్నారు. తనకు అనుకూలంగా వ్యవహరిస్తే వారికి కావలసిన అన్ని పనులను తక్షణ చేసిపెట్టే ఈ కీచక ఉద్యోగి అతని పని చేయకుంటే వారిని ఏదో ఒక సాకుతో వారు పనిచేస్తున్న ప్రాంతం నుండి దూర ప్రాంతాలకు సిఫార్సు చేసి మరి తనకు లొంగించుకునే రకం ఈ కీచకుని నైజాం. అంతే కాకుండా కొంతమంది ఫోర్త్ క్లాస్ మహిళా ఉద్యోగులను తన ఇంటి వద్ద వెట్టి చాకిరి చేయించుకోని వారిపై తరచు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు అనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి . ఈ కీచకుడు గత రెండు సంవత్సరాల క్రితం అన్నమయ్య జిల్లా మదనపల్లి పరిసర ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న సమయంలో వైద్య ఆరోగ్య శాఖలో చేసిన అవినీతి లీలలు అంతా ఇంకా కావు. మదనపల్లి తోపాటు వాయల్పాడు క్లస్టర్లలో విధులు నిర్వహిస్తున్న సమయంలో లక్షల రూపాయలను కింది స్థాయి సిబ్బంది నుండి వసూలు చేసుకోవడమే కాకుండా. అక్కడి కొంత మంది మహిళా మిగతా 2లో..

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కీచక ఉద్యోగి..

### మొదటిపేజీ తరువాయి

ఉద్యోగులను కూడా తీవ్ర లైంగికంగా వేధించడంతో అతగాడిపై పుంకాలు పుంకాలుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదులు సైతం అందాయి. అయినా కూడా అతనిపై సంబంధిత ఉన్నత శాఖ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలకు ఉపక్రమించకపోగా అతగాడిని అంటే ఆ కీచక ఉద్యోగస్తుడిని అక్కడనుండి చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు బదిలీ చేయడం జరిగింది. ఎలుక తోలు చర్చి ఏడాది ఉతికిన నలుపు నలుపే గాని తెలుపు కాదు ఆమె నానుడికి ఏమాత్రం తగ్గని ఈ కీచక సూపర్డెంట్ స్థాయి ఉద్యోగి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కూడా తన పాత పద్ధతినే అవలంబిస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు బదిలీపై వచ్చిన సంవత్సరకాలం ముందు కీలక బాధ్యతలను నిర్వహిస్తూ కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై ఉన్నత అధికారులకు జిల్లా వైద్యశాఖ లో విధులు నిర్వహిస్తున్న కొంతమంది కిందిస్థాయిబంది రహస్యంగా నివేదించడంతో ఆ కీచక సూపర్డెంట్ స్థాయి అధికారిని కీలక బాధ్యతల నుండి తప్పించి మరో బాధ్యతలను అందించడం జరిగింది తప్ప అతనిపై చర్యలు తీసుకోకపోవడంతో ఈ మహా కీచకుడు ప్రస్తుతమున్న హోదాలో కూడా జిల్లా వ్యాప్తంగా వివిధ పిఎస్సీలలో విధులు నిర్వహించే కొంతమంది అతని కిందిస్థాయి మహిళ సిబ్బందిని మరల లైంగిక వేధింపులకు గురిచేయడం మొదలుపెట్టాడు అనే తెలుస్తుంది. ప్రస్తుతం నీచుడు నిర్వహిస్తున్న విధులలో జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ సంబంధించిన జీతభత్యాలు ఇంక్రిమెంట్లు వగైరాలు ఉండడంతో ఇతగాడికి ఎవరు మద్దతుగా ఉంటారు వారికి ఎంతటి పనినైనా క్షణాల్లో చేసి ఇస్తున్నాడని కూడా ఆ శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఇక్కడ కూడా తన కింద పని చేస్తున్న కొంతమంది మహిళ సిబ్బందిని తన ఇంటి వద్ద పని మనుషులుగా వాడుకుంటూ అందులో అతని మాట విన్నవారిని తన మనిషిగా లైంగిక వాంఛ తీర్చమని వయసుతో నిమిత్తం లేదని చెప్పి వాడుకుంటున్నట్లు కూడా తెలియ వచ్చింది. ఈ నీచుడు కొంతమంది క్రింది స్థాయి మహిళా ఉద్యోగులను మానసికంగా తన క్షణకాల లైంగిక కోరికల కోసం వాడుకోవడమే కాకుండా వైద్య ఆరోగ్య శాఖలో అవినీతి పనులతో సంపాదించిన అక్రమ ఆదాయాల గురించి నేటి దినపత్రిక సూర్య మరో సంచికలో పాలకుల ముందుకు తీసుకురానున్నది.



## రైతు క్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

### సన్మాన సభలో ఎమ్మెల్యే విజయశ్రీ..

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంటూ రైతు క్షేమంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. సూళ్లూరుపేట రైతు సేవా సహకార సంఘం అధ్యక్షులుగా ఏ. జి . బాలచంద్రా కిషోర్ నియమితులైన సందర్భంగా గురువారం సాయంత్రం సూళ్లూరు పేట పట్టణ ప్రాంతంలోని సహకార సంఘం కార్యాలయంలో అధ్యక్షులు ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, పార్థసారథి దంపతుల తోపాటు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ' ఇటు సంక్షేమం అటు అభివృద్ధి చూసు కుంటూ రైతులకు పక్షి పాతిగా ఉంటూ పరిపాలిస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తూ ముందుకు పోతున్నారని అన్నారు . అది చూసి ఓర్వలేని ప్రతి పక్షం బురద చల్లే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు రైతులకు అండగా ఉంటూ వారికి కావలసిన సామగ్రిని అందించాలని అన్నారు. అనంతరం సహకార సంఘం అధ్యక్షుడు కిషోర్ సన్మా న సభకు వచ్చిన అధి దులను ఘనంగా సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తది తరులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో జిల్లాస్థాయి కళా ఉత్సవ్ ప్రారంభం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్‌లో జిల్లా స్థాయిలో కళా ఉత్సవ్ కార్యక్రమాన్ని ఇన్చార్జి ప్రిన్సిపాల్ దామోదర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో కలల యందు గాత్రం సంగీతం వ్యక్తిగత బృందం వాయిద్యం సంగీతం వ్యక్తిగత బృందం, నృత్యం వ్యక్తిగత గ్రంథాలు ఈ పోటీలలో 250 మంది విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోటల అధికారి రంజిత్ కుమార్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## అనంతపురం బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో శ్రీకాళహస్తి విద్యార్థులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బాల్ బాడ్మింటన్ ఓటీలలో శ్రీకాళహస్తి విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడాకారులకు డికె చైతన్య ఆది కేశవులు దాతృత్వంతొ 10 వరాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలు అనంతపుర్ జిల్లా జడ్పీ హై స్కూల్ గ్రౌండ్ బాట్లపల్లి ధర్మవరం లో 12,13,14, తేదీలలో జరుగు పోటీల్లో జూనియర్స్ బాల బాలికలు క్రీడాకారులకు డీకే చైతన్య ఆది కేశవులు చేయూత నవ్వడం జరిగింది. క్రీడాకారులకు తిరుపతి మహిళా యూనివర్సిటీలో జరిగిన 07 రోజుల కోచింగ్ క్యాంప్నకు కావాల్సిన సదుపాయాలు సౌకర్యాలను భోజనాలు కల్పించారు. క్రీడా దుస్తులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బాల్ బాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనున్న క్రీడాకారులు ఈ పోటీలలో మంచి ప్రతిభను కనుపరిచలని విజేతలుగా నిలవాలని ప్రోత్సహిసుత్తు ఈ క్రీడలు వల్ల స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ విద్యా అవకాశాలు పొందవచ్చని ముఖ్యంగా బాలికలు మహిళలు క్రీడా, విద్య, ఉద్యోగ అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలని. క్రీడలు వల్ల మానసిక శారీరక దృఢత్వం పొందవచ్చని క్రీడాకారులకు తెలుపుతూ ప్రస్తుత యువత చెడు అలవాటులను విస్మరించి క్రీడలు పట్ల అవగాహన కలిగి విద్య ఆరోగ్య ఉద్యోగ పట్ల ఆసక్తి చూపాలని తెలిపారు. యువతకు క్రీడలు మంచి మార్గంలో నడుపుతాయని తెలిపారు. మా నుంచి మా సంస్థ లు నుంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులకు,విద్యార్థినీ విద్యార్థులకు మా ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందని చెప్పారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**-వైద్యాధికారులు డాక్టర్ ఛత్రప్రకాష్ రెడ్డి, డాక్టర్ పూర్ణ**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం రామచంద్రాపురం మండలంలోని కమ్మపల్లి, కుప్పంబాదూరు పిహెచ్సీల్లో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారులు డాక్టర్ ఛత్రప్రకాష్ రెడ్డి, డాక్టర్ పూర్ణ తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకు న్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగినది ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్య భాను, ఎంపిహెచ్ఈవో ప్రసాదరావు, సిహెచ్ఓ రమేష్ బాబు, పిహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# మామిడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



**- గిట్టుబాటు ధర కింద కేజీ తోతాపురి మామిడికి రూ.4 ప్రకటించిన ప్రభుత్వం**

**- రూ.10 కోట్లకు పైగా మామిడి పంట అభివృద్ధి కి కేటాయింపు**

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** మామిడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు కేజీ తోతాపురి రూ.4 చొప్పున రూ.160 కోట్లకు పైగా ఈ నెల 20 నుండి 25 వ తేదీలోపు దాదాపు 37 వేల మంది రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం లో మామిడి రైతులకు జమ చేయనున్న సబ్సిడీ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ మామిడి సీజన్ లో సుమారు 37 వేల మంది రైతుల నుండి గుజ్జు పరిశ్రమలు ర్యాంపు ల ద్వారా దాదాపు 4.10 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. చివరి కేజీ వరకు కూడా కొనుగోలు చేయడం జరిగిందని, పరిశ్రమలు, ర్యాంపు ల వద్ద కేజీ రూ.8 అందించడం జరిగిందని, ప్రభుత్వం సబ్సిడీ కింద రూ.4 అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సెప్టెంబర్ 20 నుండి 25 వ తేదీ లోపు రైతుల ఖాతాలకు డిబిటి పద్ధతిలో సుమారు రూ.160 కోట్లు సబ్సిడీ జమ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి గత రెండు నెలల నుండి క్షేత్ర స్థాయిలో వివరాలను సేకరించామన్నారు. గుజ్జు పరిశ్రమల నుండి 2.35 మెట్రిక్ టన్నులు, ర్యాంపు ల నుండి 1.65 మెట్రిక్ టన్నులు మొత్తం 4.10 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. దక్షిణ భారత దేశం ఇంత మొత్తంలో మామిడి రైతులకు సబ్సిడీ అందించడం జరగలేదని, రైతులు గుర్తించాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన మామిడిని బట్టి ఒక్కొక్క రైతుకు సుమారు 10 టన్నుల మామిడికి గానూ రూ.40 వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల నుండి చెల్లించే నగదు మామిడి గుజ్జు అమ్మకంను బట్టి రైతులకు పరిశ్రమల యాజమాన్యం అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటల అభివృద్ధి కి సుమారు రూ.20 కోట్లు ఖర్చు చేయగా, మామిడి కాయల కవర్లు, కొత్త మొక్కలు, మౌలిక సదుపాయాలు, ట్రైనింగ్ కి సంబంధించి రూ.10 కోట్లు ఖర్చు చేశామన్నారు. 10,500 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ కొరకు రూ.100 కోట్లకు పైగా ఉపకరణాలు అందించడం జరిగిందన్నారు. సబ్సిడీ కి స్పందించి ప్రభుత్వం ఇచ్చిన సూచనలను మాత్రమే రైతులు గుర్తుంచుకోవాలని, బయట వ్యక్తుల మాటలు నమ్మవద్దని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక రంగ అభివృద్ధి కి సహకారం అందిస్తుందని, ముఖ్యమంత్రి మామిడి రైతులు మరియు గుజ్జు పరిశ్రమల శ్రేయస్సును ఆలోచిస్తున్నారు. సబ్సిడీ జమ కాని రైతులు ఆందోళన చెందవద్దని, ఆర్ ఎస్ కే ల వద్దకు వెళ్లి సమస్యలను తెలియపరిస్తే జమ చేస్తామన్నారు.

## విద్యానగర్ లో బేకరీపై జిల్లా ఆహార భద్రతాధికారి మద్దులేటి తనిఖీ



**కోట మేజర్ న్యూస్ :** మండలంలోని విద్యానగర్ లోని ఎక్స్ట్రా బేక్స్ బేకరీపై తిరుపతి జిల్లా ఆహార భద్రతాధికారి ఆకస్మికంగా వారి సిబ్బంది తో తనిఖీ చేశారు. అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూ దాడుల్లో భాగంగా కుళ్ళిన పండ్లు, ఎక్కువ కాలం నిలువచేసిన బ్రెడ్లు, కాల పరిమితి దాటిన అనేక రకాల పిండి వంటకా లను గుర్తించామని అన్నారు. ఈ బేకరీ కి సంబంధించి మెయింటినెన్స్ పూర్తిగా లేదని ఇలా ఉంటే కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా అధికారి వచ్చి పర్యవేక్షణ చేస్తున్నప్పుడు షాపులో పనిచేస్తున్నటువంటి వాడు రౌడీయిజం చేస్తున్నాడని, ఈ బేకరీలో రౌడీయిజాన్ని పెంచి పోషిస్తున్నారా అని అడిగారు. ఇలాంటి రౌడీయిజానికి భయపడేది లేదంటూ, ఎక్కడ న్యాయం జరిగిన భారతీయ జనతా పార్టీ తరపున మేముంటామని ఆయన అన్నారు. వారి వెంట కోట మండల బిజెపి అధ్యక్షులు పులి సురేష్, బిజెపి సీనియర్ నాయకులు శరత్ చంద్ర రెడ్డి, యువ నాయకుడు సుధీర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## వేకానంద ఆదర్శంగా యువత ముందుకు నడవాలి



**గూడూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో దిగ్విజయ్ దివస్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముఖ్య వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ జిల్లా కళాశాల విద్యార్థి ప్రముఖ మన్నూరు మల్లికార్జున మాట్లాడుతూ భారతదేశ యొక్క గొప్పతనాన్ని సంస్కృతిని సాంప్రదాయాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన రోజుగా పేర్కొన్నారు. సెప్టెంబర్ 11వ తేదీ 1893లో స్వామి వివేకానంద గారు చికాగో మహాసభల్లో మాట్లాడారని తెలిపారు. స్వామి వివేకానంద ప్రపంచానికి జ్ఞాన భిక్ష పెట్టారని భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ యువత విద్యార్థులు స్వామి వివేకానంద గారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని ఆయన తెలిపారు, విద్యార్థులు యువత దేశం కోసం ముందడుగు వేయాలని దేశ అభివృద్ధిలో పాటుపడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం గూడూరు నగర అధ్యక్షులు శివశంకర్ బీజేవైఎం నగర కార్యదర్శి చైతన్య, మస్తాన్, నవీన్, కిరణ్, ప్రదీప్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 17 కుటుంబాలకు పాదరక్షలు దుప్పట్లు, కూరగాయలు పంపిణీ



**కోట,మేజర్ న్యూస్:** కోటలోని శ్రీ ప్రగతి హాస్పిటల్స్ లో శ్రీ ప్రగతి విద్యాసంస్థల, హాస్పిటల్స్ అధినేత పసుపులేటి కిషోర్ జన్మదిన సందర్భంగా 17 కుటుంబాలకు 15 వేల రూపాయల విలువచేసే పాదరక్షలు,దుప్పట్లు,కూరగాయలను కిషోర్ దాక్టర్ దివ్య ప్రియ,నిహాల్ మనోహర్లు అందజేశారు.ముఖ్య అతిథు లుగా పాల్గొన్న శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవా సమితి అధ్యక్షులు అల్లం రమణయ్య,తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతాచార్యులు మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం చాలా సంతోషకరమని,ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కిషోర్ కు,వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నరేష్ శర్మ,కోన సాయిబాబుశర్మ,పవన్,శివకుమార్,రూపేష్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నగరి గంగమ్మకు టీటీడీ పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే భాను



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి జాతర సందర్భంగా శ్రీ గంగమ్మ తల్లికి తిరుపతి తిరుమల దేవస్థానం అనుబంధంలోనున్న శ్రీ శ్రీ శ్రీ భూనీలదేవి సమేత శ్రీ కరియా మాణిక్య స్వామి ఆలయం వద్ద నుండి టిటిడి తరపున పట్టువస్త్రాలు సమర్పించి, అమ్మవారిని దర్శిం చుకున్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్కు ఆలయ మర్యాదలు చేసి తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పీఆర్సీ కమిటీని నియమించాలి, డిఏ అరియర్స్ వెంటనే చెల్లించాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని తిరుపతి ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలత్తూరు జగన్నాథం తెలి పారు. మండలంలోని వేడాం జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల శాఖ అధ్వర్యంలో ఎస్టీ యూ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్సీ కమిటీ వెంట నే నియమించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దసరాకైనా ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికులకు కరువు భత్యాలు వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయు లకు చెల్లించవలసిన పెండింగ్ బకాయిలు, రిటైర్మెంట్ ఉద్యోగస్తుల పెన్షన్ గ్రాట్యూటీ చెల్లింపులు, ఈ ఎల్ నగదు, ఏపీ జీఎల్ ఐ,జడ్పిపిఎఫ్ తదితర రుణాలు బకాయిలు సత్వరమే చెల్లించేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువశ్రీ మురళి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి దేవేంద్ర పెరిమిడి ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తొండు క్రిష్ణయ్య, శ్రీనివాసులు, గుమ్మడి మురళి, జిల్లా కార్యదర్శి శ్రీహరి, శ్రీకాళహస్తి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధన కిషోర్, తోటి రమణయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

- వేదమంత్రాలు, మంత్రోచ్ఛారణలతో మార్మోగిన మల్లాం ఆలయం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మల్లాంలో వళ్ళీ, దేవసేనా సమేత స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణాన్ని గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవమూర్తు లను వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో ఉత్సవమూర్తులను ఉంచి వేదమంత్రాలు, మంత్రోచ్ఛారణల నడుమ అత్యంత వైభవంగా కళ్యాణాన్ని కన్నులకు కట్టేలా జరిపించారు. ముత్యాలు తలంబ్రాలు కనువిందు చేయగా వళ్ళీ,దేవసేనా సమేతుడైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సమ్మోహనాకార రూపంలో భక్తులకు దర్శనమి



చ్చాడు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకోగా, ఆలయ కమిటీ నిర్వాహకులు వసతులు ఏర్పాటు చేసి,తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. స్వామి కళ్యాణం సందర్భంగా పలు గ్రామాలకు చెం దిన వధూవరులు వివాహ బంధంతో ఒకటయ్యాయి. మధ్యాహ్నం దువ్వూరు హనుమంతరామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు కళ్యాణా నికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ చిన్న బలరా మయ్య ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్రీకాళహస్తి కోర్టు సముదాయంలో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్ష దారులు ఉపయోగించుకోండి

- శ్రీకాళహస్తి జడ్జి శ్రీనివాస్ నాయక్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** జాతీయ లోక్ అదాలత్ కక్ష దారులు, వివిధ శాఖలు అధికారులు ఉపయోగించుకోవాలని 12 వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ తెలిపారు. శనివారం సెప్టెంబర్ 13 వతేదీ జాతీయ లోక్ అదాలత్ ను కచ్చిదారులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ పోలీసులు న్యాయవాదులు, శాఖలు అధికారులకు ఆదేశాలు అందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 13న తేదీ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, బ్యాంకు శాఖలకు సంబంధించి ప్రీ లిటికేషన్ కేసులు తదితర కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కచ్చిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో సమస్యలు పరిష్కరించుకుంటే సమస్య పూర్తి కావడంతో పాటు అపీల్ చేసుకునే అవకాశం కూడా ఉండదని తెలిపారు. సెప్టెంబర్ 13న తేదీ ఉదయం 9 గంటల నుండి 5 గంటలు వరకు జరిగే ఈ లోక్ అదాలత్ ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.



## రోల్ బాల్ క్రీడలో పథకాలు సాధించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా తరపున కేరళ రాష్ట్రం కొల్లంలో ఈనెల 13 14 రెండు రోజులు పాటు జరగబోయే సౌత్ జోన్ గవర్నమెంట్ సీనియర్ రోల్ బాల్ సీనియర్ క్రీడలో పథకాలతో తిరిగి రావాలని క్రీడాకారులను శాప్ చైర్మన్ రవి నాయుడు ప్రోత్సహించారు. ఈ మేరకు గురువారం శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన కార్యక్రమానికి శాప్ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరై రోల్ బాల్ సీనియర్ బాల బాలికలు క్రీడాకారులకు టీం జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆయన అభినందించారు. జాతీయస్థాయి పోటీలలో రాణించేందుకు కృషి చేయాలని కోరారు. ఇందులో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ డిఎస్డివో శశిధర్, ఏపీ రోల్ బల్ సెక్రెటరీ అనిల్ కుమార్ రెడ్డి, స్కేటింగ్ కోచ్ ప్రేమ్ నాథ్, టీం కోచ్ లలిత, ప్రియ, కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

## పార్థసారధి భట్టాచార్యులు జీవితం ఆదర్శం



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేడు వైఖానస గ్రంథ సంపత్తి నిలిచిందంటే అందుకు పార్థ సారధి కారణమని, ఆయన జీవనాన్ని విద్యార్థులు, సమా జం ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ఆచార్యులు కొని యాడారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆగమసదనం మంది వైఖానసాగమ విభాగంలో రాష్ట్రపతి పురస్కార గ్రహీత, ప్రముఖ వైఖానసాగమ పండితులు తి.తి.దే ఆగమ సలహాదారులు వై య్యాకరణ పంచానన శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారథి భట్టా చార్యులు 130వ జయంతి వేడుకలు అకాడమిక్ డీన్ ఆచార్య గోలి సుబ్రహ్మణ్య శర్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంగళగిరి కి చెందిన ప్రముఖ వైఖానసాగమ పండితులు దీవి శ్రీనివాసాచార్యులు, శత్రుఘ్నాచార్యులు, తిరుమల దీవి రాఘవ దీక్షితులు, కార్యదర్శి శ్రీనివాస్ దీక్షితులు, ప్రభాకరాచార్యులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ఆంధ్ర తమిళనాడు కర్ణాటక ప్రాంతాలలో సంచరిస్తూ వివిధ గ్రంథాలను సంకలనం చేయటం అలా అనేక గ్రంథాలని పరిశీలించి పరిష్కరించి వాటిని తెలుగులో ప్రచురించారని తెలిపారు. ఈ సందర్భంగా గత రెండు సంవత్సరాలుగా వైఖానసామంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హరిచరణ్, సాయిగౌతమ్ తేజ లకు ఉత్తమ ప్రతిభ పురస్కారంతో పాటు 5 వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్లు డా.కే.హెచ్ రాజేష్, ప్రవ్వా రామకృష్ణ, సూర్యనారాయణ మూర్తి, పురుషోత్తమాచార్యులు, పరాశరం భావనారాయణా చార్యులు, డా.గంజాం రామకృష్ణ, డా.ఎం మణిదీప్ కుమార్, పీఆర్వో డాక్టర్ టి బ్రహ్మాచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## "మిషన్ శక్తి సంకల్ప" పై విద్యార్థులకు అవగాహన



**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొండాగుంట జిల్లా పరిషత్ హై స్కూల్లో "మిషన్ శక్తి సంకల్ప్" పై ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ గూడూరు సిడిపిఓ ఎస్కె మెహభూబి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం ఉదయం విద్యార్థులకు పోషకాహార, పరిరక్షణ, ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ గాంధీనగర్ సెక్టార్ సూపర్ వైజర్ ఎల్ స్వరూపారాణి మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్య చైతన్యం వారి పరిరక్షణ, బాల్య వివాహాలు, పోషకాహారాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆడపిల్లలు వారి తల్లిదండ్రులు ఇచ్చే సలహాలను మాత్రమే పాటించాలన్నారు. కిశోరి బాలికలకు బాల్య వివాహాలు వాటి అనర్థాలపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలు ఉన్నత పాఠశాలల్లో అవగామన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే చిల్లకూరు మండలం చింతవరం ఉన్నత పాఠశాలలో కూడ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పద్మ బాల్య వివాహాలతో జరిగే అనర్థాలను కిశోరి బాలికలకు వివరించారు. 18 సంవత్సరాలు నిండక మునుపు వివాహం చేయరాదని దీనికి కారణంగా రక్త హీనత, తల్లి బిడ్డ ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా ఉన్నత పాఠశాలలో మిషన్ శక్తి సంకల్ప్ కార్యక్రమాల్లో భాగంగా పిల్లలకు హక్కులు, మంచి స్పర్శ, చెడు స్పర్శ, స్వీయ సంరక్షణ, మొదలగు అంశాలపై అవగామన కల్పించారు. చిన్నారులు ఒక లక్ష్యంతో చదువు కొనసాగించాలని సంకల్పం తీసుకోవాలన్నారు. కిషోర్ బాలికలకు కిషోర్ వికాసం ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. పిల్లలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించా ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సుమతి, అంగన్‌వాడి వర్కర్లు ప్రభావతి, జయమ్మ, ఈశ్వరమ్మ, శాంతి, వెంకటరత్నమ్మ, సుమతి, రేణుకమ్మ, సుశీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్‌గా నైనార్ మహేష్‌యాదవ్

**11 మందితో చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు**

**పాలకమండలిలో ఎమ్మెల్యే అనుచరులకే పెద్దపేట**

**టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ సిఫారసు చేసిన వారికి మొండి చేయి**

**అసంతృప్తిలో టిడిపి ఆశావహులు**

**ఎమ్మెల్యేకి విధేయత చూపిన మహేష్ యాదవ్‌కు చైర్మన్ పీఠం**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో ఎమ్మెల్యే పదవి తర్వాత అంతటి ప్రాముఖ్యత కలిగిన తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్ పదవి. ఆ పదవిని ఎట్టకేలకు తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్‌యాదవ్‌కేనని టిడిపి, జనసేన పార్టీలోని కొంత మంది ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తాతయ్యగుంట గంగమ్మ పాలకమండలి చైర్మన్ పదవితో పాటు సభ్యులుగా కొంతమంది పేర్లను సిఫారసు చేసినప్పటికీ వారెవరి పేర్లు కనపడలేదు. దీంతో ఆమె సిఫారసు చేసిన వారి ఆశలపై నీళ్లు చల్లినంత పని అయింది. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ క్యాడర్ చాలావరకు ఈ సంఘటనతో సుగుణమ్మకు దూరమయ్యే అవకాశం తప్పదు. తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పాలక మండలిలో తమకు చోటు దక్కుతుందనుకున్న సుగుణమ్మ అనుచరులకు ఎవరికి చోటు లేకపోవడంతో వారంతా తీవ్ర నిరాశకులోనయ్యారు. జనసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు సిఫారసు చేసిన 11 మందితో తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చారిటబుల్ ట్రస్ట్‌ని ప్రకటించారు.

**విధేయత చూపిన నైనార్ మహేష్ యాదవ్‌కు చైర్మన్ పీఠం...** తిరుపతిలో జనసేన పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకు టిడిపి నగరప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్‌యాదవ్ విశేషంగా కృషిచేసి ఎమ్మెల్యేకి దగ్గరయ్యారు. మొదటినుంచి నైనార్ మహేష్ యాదవ్ తెలుగుదేశం పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయకుడు. మూడు దశాబ్దాలకు పైగా తెలుగుదేశం పార్టీలో ఒక సైనికుడిగా పార్టీ బలోపేతం కోసం నిద్రాహారాలు మాని పార్టీ పటిష్టత కోసం పని చేస్తూ వస్తున్నారు. గెలి చిన నాటి నుండి నేటి వరకు మహేష్‌యాదవ్ తెలుగుదేశంపార్టీ నగర ప్రధానకార్యదర్శి అయి నప్పటికీ ఎమ్మెల్యేతో వెన్నంటే ఉంటూ జన సేన టిడిపి కార్యక్రమా ల్లో పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పాల్గొం టున్నారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మకు మహేష్ యాదవ్ దూర మయ్యాడనే తెలుగు దేశం పార్టీ నాయకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పట్ల మహేష్ యాదవ్ విధేయత చూపుతూ క్రమశిక్షణ గల నాయకుడిగా శ్రీనివాసులు గెలుపులో శక్తివంచన లేకుండా కీలకంగా పనిచేశాడనే విషయం అటు జనసేన, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు అందరికీ తెలిసిందే. దీంతో తిరుపతిలో ఎంతో ప్రతిష్టాత్మకమైన శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయ పాలకమండలి చైర్మన్ పదవికి నైనార్ మహేష్ యాదవ్ పేరును ఎమ్మెల్యే సిఫారసు చేశారు. అయితే కొద్ది రోజుల క్రితం జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సిఫారసుతో బత్తిన మధుబాబు తాను గంగమ్మ గుడి ఆలయ చైర్మన్ రేస్‌లో ఉన్నానని ప్రకటించుకున్నారు. మొదటి ప్రాధాన్యతగా తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్‌కు సిఫారసు చేయడం పట్ల జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు తీవ్ర అసహనానికి గురయ్యా రు. ఎట్టకేలకు ఎవరు ఎన్ని చెప్పినా చివరికి ఎమ్మెల్యే శ్రీనివాసులు సిఫారసు చేసిన మహేష్ యాదవ్‌కు తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ పదవి ఖరారు అయింది.

## ఎమ్మెల్యేని కలిసి థాంక్స్ చెప్పిన తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్

చాలా రోజులుగా ఎదురుచూస్తున్న తాతయ్యాగుంట గంగమ్మ గుడి పాలకమండలిని ఎన్డీఏ కూటిని ప్రభుత్వం ప్రకటించింది. గంగమ్మ గుడి చైర్మన్ పదవిని ఆశిస్తున్న తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్ పేరు పదకొండు మంది పాలకమండలి సభ్యుల్లో ఉంది. ఈ నేపథ్యంలో మహేష్ యాదవ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును గురువారం రాత్రి కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాజారెడ్డి, ఎస్‌వీఎం.శ్రీధర్, శ్రీనివాన్ యాదవ్, శంకర్ యాదవ్, శరత్ యాదవ్ పాల్గొన్నారు.



# నేపాల్ నుంచి సురక్షితంగా స్వస్థలాలకు తెలుగు ప్రజలు

**ప్రభుత్వ బాధ్యతను చాటి చెప్పిన మంత్రి నారా లోకేష్**

**తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** నేపాల్‌లో జరుగుతున్న మారణ హోమంలో తెలుగు ప్రజలు ఉన్నారని తెలియగానే క్షణం కూడా ఆలస్యం చేయకుండా యువనాయకులు మంత్రి నారా లోకేష్ స్పందించారని తుడా ఛైర్మెన్ డాలర్స్ డాక్టర్ దివాకర్ రెడ్డి ప్రశంసించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా తెలుగుదేశం పార్టీ ముందు ఉంటుందన్న విషయం నేపాల్ ఘటనతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. నేపాల్ లో అల్లర్లు జరుగుతున్నాయన్న విషయం తెలియగానే మంత్రి లోకేష్ తన అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు. దీని ద్వారా బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పడమే గాక ఎక్కడెక్కడ ఉన్నారో లోకేషన్ కోఆర్డినేటర్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయించి, నేపాల్ లో చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు,వసతి సదుపాయాలు కల్పించేలా చూశారన్నారు. మానవీయ స్పందన తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారని తెలిపారు. కేంద్రంతో సమన్వయం చేసుకొని పక్కా వ్యూహంతో ఆపదలో ఉన్న ఒక్కొక్కరిని సురక్షితంగా రక్షించి 215 మందిని వారి స్వస్థలాలకు తరలించడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. గత జూన్ నెలలోనూ కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆదిబాబు వంటి తెలుగు యువకులను లోకేష్ బాబు రక్షించడాన్ని గుర్తు చేశారు.

# ముక్కంటి సేవలో టీటీడీ బోర్డు సభ్యులు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నరేష్‌కుమార్ గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అధికారులు వారికి స్వాగతం పలికారు. అంతరాలయ దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వచనం అందించారు.



# కేంద్రమంత్రి నిర్మల సీతారామన్‌కు ఘన స్వాగతం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతి పర్యటన నిమిత్తం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న కేంద్రఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్. గురువారం విచ్చేసిన కేంద్రమంత్రికి పుష్పగుచ్ఛం అందించి, దుశ్శాలువతో ఘనంగా స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, టి.టి.డి బోర్డు మెంబెర్ భానుప్రకాష్, స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరారు.

# పార్కుల్లో వాకర్స్‌కి అన్ని వసతులు కల్పించండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్:** తిరుపతిలోని పద్మావతి పార్కులో వాకర్స్ కొరకు వాకింగ్ ట్రాక్ బాగు చేసి, జిమ్ పరికరాలకు మరమ్మత్తులు చేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం పద్మావతి పార్కు, పక్కనే ఉన్న మస్టర్‌గదిని కార్పొరేటర్ షాలిని, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. పార్కు పక్కన ఫుట్ పాత్ పైన ఉన్న షాపులు తొలగించాలని, మస్టర్ గది పక్కన ఉన్న మరుగుదొడ్లలో కుళాయిలు బాగు చేయించాలని, వాకింగ్ ట్రాక్ బాగు చేయించాలని టీడీపీ నాయకులు శ్రీధర్ వర్మ, వాకర్స్ కమిషనర్‌ను కోరారు. కమిషనర్ మాట్లాడుతూ పద్మావతి పార్కుకు వచ్చే వారి కొరకు వాకింగ్ ట్రాక్ బాగు చేసి, జిమ్ పరికరాల మరమ్మత్తులు చేయించాలన్నారు. పార్కులో ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటి సుంద రంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. అలాగే మరుగుదొడ్లలో నీటి కుళాయిలు ఏర్పాటు చేసి నీరువృథా కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు, డి.ఈలు మహేష్, శిల్ప, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.



# టీటీడీ పరిపాలనా భవనంలోని పలు శాఖలను పరిశీలించిన ఈఓ

**అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేసిన ఈఓ అనిల్ కుమార్ సింఘాల్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి టీటీడీ పరిపాలనా భవనంలోని పలు శాఖలను ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ గురువారం ఉదయం సందర్శించారు. మొదటగా అకౌంట్స్, అన్నదానం, బోర్డు సెల్, ఐటీ, సోషల్‌మీడియా, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్, ప్రజా సంబం ధాల కార్యాలయం, ఎస్టేట్ కార్యాలయాలను సందర్శించి సదరు అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. టిటిడి ఈఓకు అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈఓ మాట్లాడు తూ ఉద్యోగులు నూతన సాంకేతికతను మరింతగా అంది పుచ్చుకుని వేగవంతంగా సేవలు అందించాలన్నారు. అంతకుముందు ఈఓ ఛాంబర్‌లో పద్మావతి అమ్మవారి ఆలయం, గోవిందరాజస్వామి, శ్రీకోదండరామస్వామి, కపిలేశ్వరస్వామి ఆలయాల నుండి వచ్చిన వేద పండితులు అనిల్ కుమార్ సింఘాల్ కు వేదాశీర్వచనం చేశారు. ముందుగా టిటిడి పరిపాలనా భవనానికి టిటిడి ఈవో చేరుకోగానే, పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది స్వాగతం పలికారు.టిటిడి ఈఓ వెంట ఎఫ్ఏ అండ్ సిఏఓ ఓ.బాలాజీ, అదనపు ఎఫ్ఏసిఏఓ రవిప్రసాద్, చీఫ్ ఇంజనీర్ టి.వి.సత్య నారాయణ ఉన్నారు.





# పేదరాలి భూమి మాయం..




(మొదటిపేజీ తరువాయి)

వ్యవసాయం చేస్తున్నాడు. ఆ భూమి తన తల్లి బండ వెంకటమ్మ పేరు పైన ఉండడంతో అందులో పంట వేసి తన జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలోని తన తల్లి బండ వెంకటమ్మ పేరు మీద ఉన్న భూమిని తమపై మార్చుకోవాలని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లగా అతనికి ఆశ్చర్యపోయే విషయాలు తెలిసింది. 2018వ సంవత్సరంలో శ్రీనివాసులు అనే అదే గ్రామానికి చెందిన వ్యక్తి బండ వెంకటమ్మకు చెందిన సర్వే నెంబర్ 200/2,200/3ఎ గల 3. 63 ఎకరా భూమిని అతని సంబంధంలేని బోయకొండమ్మ అనే మహిళ ఆధార్ కార్డుతో పేరుమీద దొంగ పత్రాలను సృష్టించి ఆ భూమి ఆమెదే అని నిరూపించుకోవడానికి పుంగనూరుకు చెందిన నాగరాజు అనే నోటరీ ద్వారా నోటరీ సర్టిఫికెట్ను పొంది అప్పటి గ్రామానికి చెందిన మహిళ వీఆర్వో ద్వారా వన్‌బి పొంది జరిగింది. నోటరీ సర్టిఫికేట్ అలాగే తాసిల్దార్ కార్యాలయంలో పొందిన వన్ బి ఫారంతో పాటు నకిలీ పత్రాలను తీసుకువెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిసింది. రిజిస్ట్రేషన్ సమయంలో బోయ కొండమ్మ ఆధార్ కార్డును అందించి మాన్యువల్ ఫోటో రిజిస్ట్రేషన్ కింద అతని భార్య అలివేలును తీసుకెళ్లి ఫోటో ఆధారిత రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిసింది. రిజిస్ట్రేషన్ నందు ఆ వెంకటమ్మకు చెందిన భూమిని బోయ కొండమ్మ ఆధార్ కార్డు ప్రకారం బోయకొండమ్మ పేరుతో సృష్టించాడు. ఇందులో ప్రధాన పాత్ర దారులుగా వీఆర్వో. అలాగే నోటరీ పత్రాలు అందించే నాగరాజు అనే వ్యక్తితో పాటు నేటికీ పుంగనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుటడాక్యుమెంట్ రాసుకుంటున్న ఓ డాక్యుమెంట్ రైటర్ వ్యవహరించాలని బయటపడింది. అంతేకాకుండా 2018లో సబ్ రిజిస్టర్ గా ఉన్న అధికారి కూడా ఇందుకు సహకరించి శ్రీనివాసులు అనే వ్యక్తి నుండి అధిక మొత్తంలో వసూలు చేసినాడని కూడా ఆరోపణలు ఉన్నాయి. అంతే కాకుండా బండ వెంకటమ్మ భూమిని కబ్జా చేయాలని కొన్ని ఏళ్లగా వేచి ఉన్న శ్రీనివాసులు అనే వ్యక్తి ఆమె మరణానంతరం ఆభూమిని కబ్జా చేసేందుకు ఈ ముగ్గురి సహకారంతో కబ్జాకు పాల్పడినట్లు పక్కా ఆధారాలతో బయటపడింది. అప్పటి విఆర్ఓ కూడా ఈ శ్రీనివాసులకు సహకరించి ఎలాంటి రికార్డులు పరిశీలించకుండా వన్ బి అందించడం వెనుక భారీ మొత్తంలో వసూలు చేసినట్లు కూడా ఆరోపణలు వినబడ్డాయి. అప్పట్లో 1బి బండా వెంకటమ్మ పేరు బదులుగా బోయకొండమ్మ పేరుతో ఎలా వచ్చిందో అలాగే ఇందులో ఎలాంటి సంబంధం లేని బోయకొండమ్మ ఆధార్ కార్డు మీద వన్ బి ఎలా ఇచ్చారో దాని ఆధారంగా నోటరీ నకిలీ పత్రాల మీద నోటరీ ఏ విధంగా ఇవ్వడం జరిగింది అనే కోణంలో నేటి దినపత్రిక సూర్య వివరాలు సేకరించడంతో ఈ ముగ్గురు కలిసి పేదరాలికి సంబంధించిన భూమిని ఏ విధంగా కబ్జా చేశారు బయటపడింది. 2018లో వన్‌బిలో బోయ కొండమ్మ పేరు ఉన్న ఫారం ఎలాంటి ఫిర్యాదు లేకుండా ఈ మాసం అనగా సెప్టెంబర్ రెండవ తేదీ మరలా బండా వెంకటమ్మ పేరు మీద ఎలా వచ్చిందో ఎవరికి అంతు పట్టడం లేదు. వన్ బి మారిన రిజిస్టర్ కార్యాలయంలో మాత్రం ఇప్పటికీ నకిలీ ధృపరత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్న బోయకొండమ్మ పేరుతో ఈసీ అలాగే కబ్జా చేసిన శ్రీనివాసులు భార్య అలివేలు ఫోటోలు రిజిస్టర్ అయి ఉన్నాయి. దీనిపై ప్రస్తుత సబ్ రిజిస్టార్‌ను వివరణ కోరగా తమ నివేదికలో వారు రిజిస్ట్రేషన్ చేసుకున్న సమయంలో ఆధార్ కార్డులో ఉన్న బోయ కొండమ్మ పేరు మీద రిజిస్ట్రేషన్ జరిగింది వాస్తవమేనని అలాగే ముఖా ఆధారిత రిజిస్ట్రేషన్ సమయంలో ఆమె పోలికలు ఉన్న మహిళను సరిగా గుర్తించకుండా రిజిస్ట్రేషన్ జరిగి ఉండవచ్చునేమోనని చెప్పుకొచ్చారు. దీనిపై బాధితురాలి కుమారుడు రాముడు తమకు ఫిర్యాదు చేశారని ఈ నివేదికను తమ జిల్లా రిజిస్టార్కు పంపడం జరిగిందన్నారు. జిల్లా రెసిస్టర్ నుండి వచ్చే ఆదేశాలు మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏది ఏమైనా పేదరాలికి సంబంధించిన పట్టా భూమిని ఇన్ని నకిలీ పత్రాలతో దర్జాగా దోచుకున్న ప్రధాన భూ బకాసురుడు శ్రీనివాసులు పై చర్యలు తీసుకొని తమకు సత్వర వేడుకుంటున్న బండా వెంకటమ్మ కుమారుడు రాముడికి న్యాయం చేయవలసిన అవసరం రెవెన్యూ అధికారులకు ఎంతైనా ఉంది. అలాగే 2018 నందు రిజిస్టర్‌గా విధులు నిర్వహించిన సబ్ ఇన్నారు అదేవిధంగా అప్పటి మహిళా విఆర్ఓతో పాటు ముస్లిం డాక్యుమెంట్ రైటర్, ఎలాంటి పరిశీలన చేయకుండా నోటరీని అందించిన నోటరీ పై కూడా వీరందరిని తన కబ్జాలో ప్రధాన పాత్రధారులుగా చేసిన శ్రీనివాసులు గురించి మరిన్ని నిజాలు నేటి దినపత్రిక సూర్య పాఠకులకు మరో సంచికలో తెలియజేయునది.

## కన్నుల పండువగా పోలేరమ్మ జాతర

**వెంకటగిరి మేజర్ న్యూస్** ఇసుకేస్తే రాలనంత జనంతో వెంకటగిరి పట్టణం పోటెత్తింది. అశేష భక్తజనులు మొక్కులతో పోలేరమ్మ జాతర గురువారం సాయంత్రం ఆరుగంటలకు వైభవోపేతంగా ముగిసింది. పోలేరమ్మ జాతరకు బయటి ప్రాంతాల నుంచి తరలి వచ్చిన బంధుమిత్ర పరివారంతో ప్రతి ఇంటా సందడి నెలకొంది. దివ్యాభరణాలతో ముస్తాబైన పోలేరమ్మ బుధవారం రాత్రి అత్తారిల్లైన చాకలింటి నుంచి పూలతో అలంకరించిన రథంపై ఆసాదుల తప్పెట్ల నడుమ ఊరేగింపుగా పోలేరమ్మ గుడి వద్దకు గురువారం తెల్లవారుజామున ప్రధాన ఆలయం వద్దకు పోలేరమ్మ చేరుకున్నారు. ప్రధాన ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేప మండపంలో కొలువుదీరిన తర్వాత భక్తుల దర్శనాలు ప్రారంభమయ్యాయి. వర్షం కారణంగా గురువారం తెల్లవారుజామున జనం తాకిడి పెద్దగా లేకపోయినా 6 గంటల నుంచి అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తి మొక్కులు చెల్లించుకున్నారు. రాజాగారి నగిరి నుంచి బంగారు శూలం, సరుడున, సరవళ్లను రాజాగారి అనుచరులు అమ్మవారికి సమర్పించారు. అనంతరం కుండలో వెలిగించిన గండ దీపాన్ని ఎట్టివారు అమ్మవారికి చూపించి పొలిమేరల లోకి తీసుకువెళ్లారు. అమ్మవారి బలి దున్నపోతును నరికి ఆ రక్తంతో పొలికుండల్లోని అన్నంతో కలిపి ఊరి పొలిమేరల్లో చల్లారు. ఈ పొలి చల్లడం వల్ల ఊరిని చీడపీడలు ఆశించవన్నది ఇక్కడి ప్రజల నమ్మకం. దున్నపోతు రక్తంతో తడిచిన కత్తిని అమ్మవారికి చూపించిన తర్వాత ప్రత్యేకంగా పూలతో అలంకరించిన ట్రక్కులో అమ్మవారి ప్రతిమను కూర్చోబెట్టి భక్త జనసందోహం నడుమ కైవల్యానది మీదుగా మల్లయ్య తోట వద్ద ఏర్పాటు చేసిన విరూప మండపానికి తీసుకొచ్చి అమ్మవారి ప్రతిమను విరూపం గావించారు. అమ్మవారి ప్రతిమ విరూపం చేసే వరకు గండర దీపం ఆరిపోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అమ్మవారి మట్టిని ఇంట్లో పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, అమ్మవారి ప్రతిమ మట్టి తింటే రోగాలు దూరమవుతాయన్న నమ్మకంతో మట్టిని తీసుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున పోటీపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆనం రామనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పోలేరమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆనం రామనారాయణ రెడ్డితో పాటు తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు దర్శించుకున్నారు.





**చూస్తుండగానే అమ్మవారి ఊరేగింపు కానిచ్చేశారు...** ప్రధాన ఆలయం వద్దకు వెళ్లి అమ్మవారిని దర్శించుకోలేక పోయిన జనం ఊరేగింపులో అయినా అమ్మవారిని తనివిదీరా దర్శించు కోవాలనుకుంటే నిరాశే ఎదురైంది. ఊరేగింపు వేగంగా ముందుకు సాగి గంట వ్యవధిలోనే ముగిసింది. ఊరేగింపులో చివరి వరకూ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, కొండేపాటి గంగా ప్రసాద్ పాల్గొన్నారు. కాగా పోలేరమ్మ తల్లిని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి దర్శించుకున్నారు.

## తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యులుగా లక్ష్మణరావు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యులుగా తిరుపతికి చెందిన వినుకొండ లక్ష్మణరావును నియమించారు. ఈయన తెలుగు దేశం పార్టీ లో రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నారు. లక్ష్మణరావు తండ్రి వినుకొండ సుబ్రహ్మణ్యం రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్‌గా పదవిలో కొనసాగారు. ప్రస్తుతం లక్ష్మణరావు తండ్రి వినుకొండ సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, ప్రకాశం జిల్లా ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. లక్ష్మణరావు తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యులుగా నియమితులు కావడం పట్ల జిల్లావ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులు, ఆయన స్నేహితులు అభినందనలు తెలుపుతున్నారు. రెండేళ్ల పాటు లక్ష్మణరావు తాతయ్య గుంట గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యులుగా కొనసాగుతారు. ఆయన మాట్లాడుతూ తాతయ్య గుంట గంగమ్మ గుడి సభ్యునిగా నియమించడం ఎంతో ఆనందంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులతో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చైర్మన్ ఇతర పాలకవర్గ సభ్యులతో కలిసి ముందుకు వెళతానని చెప్పారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన కూటమి పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కోకావాండ్ల ఊరిలో డిసెంబర్‌లోపు అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం

### గ్రామీణ ప్రాంతాలలో సుమారు 100 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు ఆమోదించడం జరిగింది

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కోకావాండ్ల ఊరిలో డిసెంబర్ మాసంలోపు మౌలిక వసతులు పూర్తి చేయడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు నగరపాలక పరిధిలో 49వ వార్డు, 50 వార్డు కోకావాండ్ల ఊరిలో, మట్టి రోడ్డు, డ్రైనేజ్, విద్యుత్ సౌకర్యాలు, కుక్కల బెడద, అంబులెన్స్ సమస్య, వివిధ అంశాలపై గ్రామస్తులు కలెక్టర్‌కి విన్నవించారు. అపోలో హాస్పిటల్ వెనుక వైపు నుండి కోకావాండ్ల ఊరిలో, జిల్లా కలెక్టర్ స్వయంగా రెండు కిలోమీటర్లు నడిశాడు. గ్రామస్తుల సమస్యలను ఓపిగ్గా విన్నారు, అనంతరం గ్రామస్తులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాన్ని డిసెంబర్ లోపు అన్ని మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ గ్రామీణ ప్రాంతాలలో సుమారు 100 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టడానికి ఆమోదించడం జరిగిందని తెలిపారు. సుమారు 70 కోట్ల నుంచి 80 కోట్ల రూపాయల వరకు వివిధ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, ఇతర కాలనీలలో రోడ్లు నిర్మాణం పనులు జడ్పీ నిధుల ద్వారా ఖర్చు పెట్టడం జరిగిందని తెలిపారు. నిన్నటి రోజు పలమనేరు నియోజక వర్గంలో గ్రామీణ ప్రాంతంలో సుమారు జడ్పీ నిధులు ద్వారా1.50 కోట్ల రూపాయల రోడ్డు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు, పట్టణ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చిత్తూరు పట్టణంలో 7, 8 వార్డులలో మూడు కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కోకావాండ్ల ఊరిలో అభివృద్ధి చేయడానికి ఏఏ చర్యలు చేపట్టాలో, సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని, మున్సిపల్ కమిషనర్, ఎంఆర్ఓను జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పక్క ప్రణాళికలతో డిసెంబర్‌లోపు అన్ని మౌలిక వసతులు పూర్తి చేయడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఈఈ వెంకటరామిరెడ్డి, ప్రజారోగ్య అధికారి లోకేష్, పంచాయతీరాజ్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, చిత్తూరు ఎమ్మార్వో కులశేఖర్ పాల్గొన్నారు.





## ఘనంగా మిధున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఎస్వీయూ ప్రధాన ద్వారం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసిపి ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి హరిప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఏర్పాటుచేసిన భారీ కేకులు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి అభిమానులతో కలిసి రక్తదానం చేశారు. ఇందులో సుమారు 50 మంది అభిమానులు పాల్గొని రుయా ఆస్పత్రి అత్యవసర విభాగానికి రక్తదానం చేశారు. అనంతరం అభయక్షేత్రంలో 150 మంది అనాథ దివ్యాంగులకు అన్నదానం వితరణ చేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎంపీ మిధున్ రెడ్డి శ్రీవారి కృపాకటాక్షాలతో నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ భవిష్యత్తులో దేశ రాజకీయాలలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థి, యువజన, ప్రచార, పార్టీ రాష్ట్ర విభాగం నాయకులు పాల్గొన్నారు.

## పాపా నాయుడు పేటలో వైద్య శిబిరం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి ప్రముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డి.ఎన్.ఆర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్, రాయలసీమ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో పాపానాయుడుపేట రాస్ కార్యాలయంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. రాస్ సభ్యులు విరివిగా పాల్గొని డిఎన్ఆర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ వారి అనుభవజ్ఞులైన వైద్యులు సూచనలు మేరకు మందులు కూడా సభ్యులు అందిరికీ అందజేశారు. సభ్యులు ఉచిత వైద్య శిబిరంలో లభించిన సూచనలు మేరకు ఆరోగ్యం కాపాడుకోవాలని, వైద్య శిబిరం విజయవంతం కావడంతో రాస్ అధికారులు డిఎన్ఆర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ యాజమాన్యం తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## మిలిటరీ స్కూల్స్ ప్రవేశాలకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ మిలటరీ స్కూల్స్ లో 6, 9వ తరగతి ప్రవేశాల కోసం అక్టోబర్ 9వ తేదీలోపు విద్యార్థులు దర ఖాస్తు చేసుకోవాలని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్ విశ్వ నాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం వరదరాజనగర్ లోని విశ్వం సైనిక్ స్కూల్ లేక 8688888802, 9399976999 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## వెంకటగిరి పోలేరమ్మను దర్శించుకున్న వీపిఆర్ దంపతులు



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వైభవంగా నిర్వహిస్తున్న పోలేరమ్మ జాతరకు హాజరైన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తదితరులు గురువారం అమ్మ వారిని దర్శించుకున్నారు. చారిత్రాత్మక వెంకటగిరి పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు 40 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యవర్గంతో పాటు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి కోడూరు కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన ధనుంజయ రెడ్డి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంట్ సభ్యులు వెంకట మిథున్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ ఆవరణంలో వైఎస్ఆర్సిపి స్టేట్ కార్యదర్శి పేట ధనుంజయ రెడ్డి రక్తదానం చేశారు. ఈ క్రమంలో ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మన్ననలను పొందిన మిథున్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. కక్ష సాధింపుతో కూటమి ప్రభుత్వం మిథున్ రెడ్డిని జైలుకు పంపారని, కడిగిన ముత్యం లాగా మిథున్ రెడ్డి ప్రజల్లోకి రానున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హరి ప్రసాద్ రెడ్డి, వెదురుకుప్పం విద్యార్థి విభాగం అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## 11 కెవి విద్యుతు స్తంభాన్ని ఢీకొని టిప్పర్ బోల్తా



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం పచ్చికాపలం రోడ్డు చిన్న కనుమ వద్ద టిప్పర్ లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. వివరాలు ఇలా ఉంది. 11 కెవి విద్యుత్ స్తంభాన్ని గురువారం తెల్లవారు జామున 2:30 మధ్యలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొని టిప్పర్ లారీ ఢీకొనడంతో బోల్తా పడింది. ఢీకొట్టిన సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దాదాపు రెండు గంటల సమయం పాటు విద్యుత్ సరఫరా లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బంది పడ్డారు. తరచుగా ఈ చిన్న కనుమ వద్ద నిరంతరం ప్రమాదాలు జరుగుతూనే ఉంది ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కనకనాశమ్మ దేవాలయ అభివృద్ధికి రూ.8 కోట్లు నిధులు మంజూరు

**- కనకనాశమ్మ దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం**
**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్ మునిరత్నం**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం మండల పరిధిలోని కనకనాశమ్మ దేవాలయ అభివృద్ధికి రూ 8 కోట్లు నిధులను మంజూరు చేశారని ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ,కడ అభివృద్ధి కమిటీ రాజకీయ చైర్మన్, టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నంలు తెలిపారు. అమ్మవారి ఆలయానికి రూ.3.5 కోట్లు, రిటర్నింగ్ వాల్ కోసం రూ. 4.5 నిధులు విడుదలయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ఆలయ పరిసర ప్రాంతాలను వారు పరిశీలించడం జరిగింది. అనంతరం అమ్మవారి దేవాలయం వద్ద భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కనకనాశమ్మ దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక వసతుల చైర్మన్ ఎస్ .రాజశేఖర్, శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు, కౌన్సిలర్ సోమశేఖర్, దివాకర్, కంగుంది సర్పంచ్ ధన శేఖర్, శివ శంకర్, శెట్టిపల్లి సర్పంచ్ ఎల్లప్ప, జెకె సంతోష్, తిరుపతి గంగమ్మ దేవస్థానం డైరెక్టర్ జయరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులను నాశనం చేస్తున్న వాచ్మెన్లను తొలగించాలి

**: ఓబిసి విద్యార్థి సంఘం డిమాండ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** తాను చెడింది కాకుండా భావితరాల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న విద్యార్థులకు మద్యం తాగించి తాను విధుల్లో తాగుతూ విద్యార్థుల జీవితాలు నాశనం చేస్తున్న వాచ్మెన్లను తక్షణమే తొలగించాలని ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం నేతలు డిమాండ్ చేశారు. తాటితోపు మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో 230 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ అధికారులు విద్యార్థులను భావిభారత పౌరులుగా చేటిది ఎందుకు కృషి చేయాలి. కానీ ఇక్కడ దానికి విరుద్ధంగా రెసిడెన్షియల్ స్కూల్లో పనిచేస్తున్న వాచ్మెన్లు మద్యం సేవించి విధులు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ఈ మేరకు గురువారం ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మద్యం సేవించిన వాచ్మెన్లను తొలగించాలని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ కి వినతి పత్రం అందజేశారు. డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ విధంగా విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బంది వాచ్మెన్ పై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి తెర లేపుతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో ప్రతిక్షణం సీసీ కెమెరాలతో విద్యార్థులను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఓబిసి విద్యార్థి సంక్షేమ సంఘం అధ్యక్షులు విజయ్ ఉత్తరాది, యూనివర్సిటీ నాయకులు బజారి, చిత్తూరు జిల్లా ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట్ యాదవ్ పాల్గొన్నారు.

## హ్యాకథాన్ పోటీలో విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు మహిళా వర్సిటీ వేదికగా జరిగిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్–2025 "సెమీ ఫైనల్ పోటీలో ఎస్వీయూ విద్యార్థులు పలు విభాగాలల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాలకు చెందిన విద్యార్థులు పాల్గొని ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇచ్చిన 10 క్వాంటమ్ థీమ్ల మీద వినూత్న ఆలోచనలు ప్రదర్శించారు. ఇందులో సుమారు 50 బృందాలు పాల్గొనగా, ఎస్వీయూ కంప్యూటర్ సైన్స్ విభాగం లోని ఎమ్ఎస్ డేటా సైన్స్ కోర్సు విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ మేరకు గురువారం వర్సిటీ వీసీ సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య వెంకటేశ్వర్లు, హెచ్ఐడీ ఆచార్య అంజాబ్బాబు, ఆచార్య పద్మావతమ్మ, డాక్టర్ రమేష్ బాబు, అధ్యాపకులు పాల్గొని అభినందించారు.

## రాష్ట్రంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ విజయవంతం

**- ఎరువులు కొరత వైసిపి సృష్టి**
**- శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలు హామీల్లో భాగంగా ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సఫలీకృతులయ్యారని తద్వారా ప్రజలకు మరింత చేరువైందుకు సూపర్ సిక్స్ పథకాలు దోహదపడ్డాయని మాజీ ఎమ్మెల్యేఎస్సీవీ నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అనంతపురంలో సంయుక్తంగా నిర్వహించిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ అనే కార్యక్రమం విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఇదే పంథాలో కూడా సూపర్ సిక్స్ పూర్తిగా పథకాలను అమలు చేసి పూర్తిస్థాయిలో అమలుచేసి మరోసారి ఎన్డీఏ కూటమి అధికారంలో తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. అయితే కొంతమంది వైసీపీ నేతలు ప్రజల్లో, రైతుల్లో ఆందోళన రేకెత్తించే రీతిలో అసత్య ప్రచారాలు చేస్తూ ఉన్నారని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఎరువులు సరఫరా చేయడం లేదంటూ తాజాగా వైసిపి నాయకులు పోరుబాట పేరుతో రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లడం తాగదన్నారు. రైతంగానికి అవసరమైన యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని వైసిపి నేతల బురిడీ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు, రైతులు లేరన్నారు. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని వైసీపీ నేతలకు ఆయన హితవు పలికారు.

## గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి : డిపిఓ సుధాకర్ రావు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు అన్నారు. కార్వేటినగరం మండలం పంచాయతీ డిపిఓ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పంచాయతీలో ఉన్న రోడ్లను మురికి కాలువలను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సంబంధించి పైపులైను లీకేజీ లేకుండా చూసుకోవాలన్నారు. ట్యాంకులను 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయాలన్నారు. మురికి కాలువలను శుభ్రం చేయాలన్నారు. పంచాయతీలో ఉన్న చెత్త నుండి సంపద తయారు చేయడానికి తడి చెత్త పొడి చెత్త వేరుచేసి సంపద తయారీ కేంద్రం చేరిస్తే వర్మి కంపోస్ట్ తయారుచేసి రైతులకు అందించడం జరుగుతుందన్నారు. దీనివల్ల పంచాయతీకి ఆదాయం వస్తుందన్నారు. ప్రతి కార్యదర్శి ఇంటి పనులు వసూలు చేయాలన్నారు. వీధి దీపాలు నిరంతరం వెలగకుండా నిర్ణీత సమయంలో వెలిగే విధంగా కార్యదర్శులు దృష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు నైపుణ్యతతో స్కేటింగ్‌లో ప్రతిభ చాటాలి : శాప్ చైర్మన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యార్థులు నైపుణ్యతతో స్కేటింగ్ క్రీడలో ప్రతిభ చాటి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు పేరు తీసుకురావాలని శాప్ చైర్మన్ రవి నాయుడు పిలుపునిచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్ ఎంపిక పోటీలు గురువారం శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు పాల్గొని స్కేటింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. ఇందులో ఎంపికైన 172 మంది క్రీడాకారులు వచ్చేనెల విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీవో శశిధర్, జిల్లా స్కూల్ గేమ్ కార్యదర్శులు కిషోర్, భార్గవి, శాప్ స్కేటింగ్ కోచ్ ప్రేమ్ నాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు గాంధీ, శోభన్ బాబు, శ్రీధర్, వినోద్ పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే మహిళలకు రుణాల పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజక వర్గంలోని ఆరు మండలాల మహిళా సంఘాలకు గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ చే శుక్రవారం వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నట్లు జీడి నెల్లూరు ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారుడు చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు వెదురుకుప్పం వెలుగు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెల్ఫ్ శాఖ ద్వారా మహిళలకు సోయం ఉపాధి నిమిత్తం వివిధ బ్యాంకుల నుండి రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల మహిళా స్వయం సహాయ సంఘాలకు రుణాలు పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొంటారని ఆయన తెలిపారు. అదేవిధంగా 3.30 గంటలకు శ్రీరంగరాజపురం మండలం సింధూ రాజపురం గ్రామంలో ఇటీవల బెంగళూరు నందు రోడ్డు ప్రమాదంలో మరణించి అవయవ దానం చేసిన నిరంజన్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించనున్నట్లు తెలిపారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి: సీడీపీఓ



**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పులిచెర్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ వాణిశ్రీ దేవి కోరారు. గురువారం రొంపిచెర్ల మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో సంకల్ప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలను నిర్మూలించాలని అన్నారు. బాల్య వివాహాల వలన గర్భం దాల్చితే తల్లీ బిడ్డకు ప్రాణ ముప్పు ఉంటుందన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే ఐసీడీఎస్ సిబ్బందికి, పోలీసు సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. బాలికలకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని అన్నారు. ప్రత్యేక చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం పౌష్టికాహారం, స్కిల్ డెవలప్మెంట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, నెలసరి శుభ్రతపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో 1098 కు కాల్ చేయాలన్నారు. వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదం నుంచి రక్షిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత, సూపర్వైజర్ శిరీషా, అంగన్వాడీ టీచర్లు అలివేలు, హసీనా, లావణ్య, సంపత్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



**పూతలపట్టు మేజర్‌న్యూస్ :** మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నాగరాజు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ వాసుదేవన్, మధుసూదన్ రెడ్డి పూతలపట్టు సర్పంచ్ మాసలామణి , సింగిల్ విండో ప్రెసిడెంట్ జగ్గారావు, మండల సీనియర్ టిడిపి నాయకులు చంద్రమౌళి, హెడ్మాస్టర్ ఈశ్వర్ ప్రసాద్, ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరై మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రమీల, చంద్ర, సుమతి, భారతి, పద్మమ్మ , మేరీరోసిలిన్, రేఖ, చంద్రన్, ఉషా, ఉదయ్ కుమార్, వడివేలు, యోగేశ్వర్ నాయుడు పాల్గొన్నారు.

## మండల సాధారణ సర్వసభ సమావేశం



**తవణంపల్లి మేజర్‌న్యూస్ :** తవణంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షమున తవణంపల్లి మండల సాధారణ సర్వసభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గురువారం అన్ని శాఖ అధికారులు పాల్గొని సమావేశంలో తాసిల్దార్ సుధాకర్ మాట్లాడుతూ రెవిన్యూ కి సంబంధించిన రీ సర్వే సమస్యలు పరిష్కరించడం సోలార్ ప్లాంట్ కి 67 ఎకరాలు గుర్తించడం స్పందన అర్జీలు రెవిన్యూ కి సంబంధించిన పరిష్కరించడం జరిగిందని సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలియజేశారు అదే విధంగా విద్యుత్ శాఖ కిషోర్ మాట్లాడుతూ సోలార్ ప్లాంట్ గుర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇంచార్జ్ రెడ్డి బాబు ఎంపీపీ పట్నం ప్రతాపరెడ్డి జడ్పిటిసి భారతి మధు కుమార్ వైస్ ఎంపీపీ అనసూయమ్మ వైద్యాధికారి ప్రియాంక అన్ని శాఖ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# నేపాల్ నుంచి సురక్షితంగా స్వస్థలాలకు తెలుగు ప్రజలు

**- ప్రభుత్వ బాధ్యతను చాటి చెప్పిన నారా లోకేష్**
**- నేపాల్ ఘటనపై ప్రకటన విడుదల చేసిన ఎమ్మెల్యే అమర్**



**పలమనేరు మేజర్ న్యూస్:** నేపాల్‌లో జరుగుతున్న మారణ హోమంలో తెలుగు ప్రజలు ఉన్నారని తెలియగానే క్షణం కూడా ఆలస్యం చేయకుండా మంత్రి నారా లోకేష్ స్పందించారని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ప్రశంసించారు.నేపాల్ లో జరుగుతున్న హింసాత్మక ఘటన పై ఆయన స్పందిస్తూ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా తెలుగుదేశం పార్టీ ముందు ఉంటుందన్న విషయం నేపాల్ ఘటనతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. నేపాల్ లో అల్లర్లు జరుగుతున్నాయన్న విషయం తెలియగానే లోకేష్ తన అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు.దీని ద్వారా బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పడమే గాక ఎక్కడెక్కడ ఉన్నారో లోకేషన్ కోఆర్డినేటర్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయించి,నేపాల్ లో చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు,వసతి సదుపాయాలు కల్పించేలా చూశారన్నారు. మానవీయ స్పందన తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారని తెలిపారు. కేంద్రంతో సమన్వయం చేసుకొని పక్కా వ్యూహంతో ఆపదలో ఉన్న ఒక్కొక్కరిని సురక్షితంగా రక్షించి 215 మందిని వారి స్వస్థలాలకు తరలించడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు.గత జూన్ నెలలోనూ కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆదిబాబు వంటి తెలుగు యువకులను లోకేష్ బాబు రక్షించడాన్ని గుర్తు చేశారు. ఇక నేపాల్ ఘటనపై జగన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం మానవతా దృక్పథంతో కూడా వ్యవహరించలేదని ఆయన విమర్శించారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి



**కుప్పం, మేజర్‌న్యూస్:** సీఎం సహాయనిధి పేదలకు ఒక వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కడ అభివృద్ధి కమిటీ రాజకీయ చైర్మన్,టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ లు పేర్కొన్నారు. కుప్పం మండలం, మున్సిపాలిటీకి సంబంధించిన 59 బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ల చేతుల మీదుగా కుప్పం తెదేపా కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు నాయుడు గారు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన కుప్పం టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శెల్వం,మాజీ ఎఎంసి చైర్మన్ సత్యేంద్రశేఖర్,కడా మెంబర్ లు సతీష్, రామచంద్ర, రఘు, రాష్ట్ర కురబకుల కార్పోరేషన్ డైరెక్టర్ రాజ్ గోపాల్, కౌన్సిలర్లు సురేష్ ,సోము,కృష్ణ,ర్, యూనిట్ ఇన్చార్జి లు,కన్నన్, శ్రీనివాసులు, హైదర్ వలి, లీలా వెంకటేష్, సర్పంచ్ లు ధనశేఖర్, సంతోష్, నాయకులు మణి, మహేంద్ర, వసంతమ్మ, శారదమ్మ మొదలైన వారు పాల్గొన్నారు.

## అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.55116 లు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి వారి ఆయలం నందు బుధవారంవారం జరిగిన హుండీ లెక్కింపులో యాభై ఐదువేలా నూట పదహారు రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కమలాకర్ రావు పేర్కొన్నారు.ఈ హుండీ లెక్కింపు లో టెంపుల్ ఇన్స్పెక్టర్ శశికుమార్,ప్రధాన అర్చకులు రాజశేఖర్, శివకుమార్ దీక్షితులు, మహేష్ దీక్షితులు, సిబ్బంది హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు వాస్తవాలనే ప్రజలకు చెప్పండి

**-తప్పును తప్పుగానే ఎత్తిచూపండి : టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** పత్రికా జర్నలిస్టులు కానీ, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కానీ ప్రజలకు వాస్తవాలనే చెప్పాలని టిటిడి పాలకమండలి చైర్మన్ బిఆర్ నాయుడు అన్నారు. గురువారం ఆధునీకరించిన ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ నాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్, నగరపాలక కమిషనర్ మౌర్య, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి,శాప్ చైర్మన్ రవినాయుడు, టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్.నాయుడు మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా ప్రజలకు తెలియజేయాలన్నారు.ప్రజా ప్రతినిధులు ఎవరైనాసరే ఏవైనా పొరబాట్లు చేసినా నిర్భయంగా ప్రశ్నించాలన్నారు. కొందరు పనిగట్టుకుని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన, పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంపై ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. అలాంటి వాటిని మీడియా ప్రతినిధులు ఖండించాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా చాలా శక్తివంతమైనదన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కు,అలాగే జర్నలిస్టులకు నిరంతరం తాను అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మురళి, బాలచంద్ర, ఇతర కార్యవర్గ సభ్యులు పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం నగరం లోని స్థానిక కొంగారెడ్డిపల్లి నందు గల పోలీస్ కాలనీలో ఐదవ డివిజన్ కార్పొరేటర్ హరిణి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ విజయానంద రెడ్డి విచ్చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, వైకాపా నగర అధ్యక్షుడు కె. పి. శ్రీధర్, రాష్ట్ర మొదలియార్ సంఘం చైర్మన్ జ్ఞాన జగదీష్, ఇతర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత ప్రపంచాన్ని సృష్టించడం మన బాధ్యత

**- ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** సమాజంలో బాల్య వివాహాలను నివారించడానికి ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 12వ తారీకు నుండి 14 వతేదీ వరకు గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లెడ్జ్ వీకెండ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేవాల యాలు, చర్చిలు, మసీదులలో మత గురువులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ లోని భాగంగా శ్రీకాళహస్తి షిరిడి సాయిబాబా మందిరంలో పురోహితులు, ఆలయ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ తో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి మాట్లాడుతూ వివాహాలు జరగడానికి వేదికైనటువంటి దేవాలయాలు, మసీదులు, చర్చిలలో బాల్య వివాహాల పైన అవగాహన కల్పించడం చాలా మంచి కార్యక్రమమన్నారు. మత పెద్దలతో చర్చించి వారి ద్వారా సమాజానికి సందేశం ఇప్పించగలిగితే ప్రజల్లో అవగాహన మరికొంచెం పెరుగుతుందన్నారు. దేవాలయాల్లో పురోహితులు, ఆలయ సిబ్బంది ఈ కార్యక్రమానికి ఎంతగానో సహకరించి బాల్య వివాహాలకు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసిన కఠినంగా ఖండిస్తామని ఈ కార్యక్రమం ద్వారా వారు తెలియజేయడం చాలా సంతోషకర విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శశిధర్ స్వామి, ఆలయ సెక్రటరీ నాగరాజు నాయుడు, జగదీష్ రెడ్డి, టీవీస్ రామగుప్త, శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ భాగ్యలక్ష్మి, టి మరియమ్మ, ఎం సుకన్య, ఎస్ మంజుల, పి హరిత, ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ రాజారెడ్డి, కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ చందమామల కోటయ్య,లత, మోహన్ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకంలో కన్నుల పండువగా కల్పవృక్ష వాహనం



**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్ర మైన కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా గురువారం కన్నులు పండువగా కల్పవృక్ష వాహనంపై సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయకస్వామి వారు ఊరేగుతూ భక్తులను అలరించాయి. ఈకార్యక్రమానికి ఆలయ ఈఓ పెంచలకిషోర్ చేతులు మీదగా పూజలు నిర్వహించారు. ప్రత్యేక ఉత్సవాలలో పుష్పల్లికి, కల్పవృక్ష వాహనం, తెప్పోత్సవం, వంటి సేవలు ప్రధాన మైనవి. కల్పవృక్ష వాహనానికి ఆలయ వరుస ఉభయదార్లు అయిన ఆలయ కార్యానిర్వహణాధికారి, అర్చకులు, వేద పండితులు, అధికార్లు, సిబ్బంది ఉభయదార్లుగా వ్యవహరించారు. ప్రతి ఏడాది స్వామివారికి కల్పవృక్ష వాహన సేవలను వైభవంగా నిర్వహించడం ఆనవాయితి. అదే విధంగా గురువారం ఉదయం వేకుజామన 4 గంటలకు స్వామి వారి మూలవిరాట్‌కు వివిధరకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, చందన అలంకరణ సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ప్రధాన ఆలయంతో పాటు గర్భాలయం, అంతరాలయం, అర్ధమండపం, అనివేటి మండపం, శుభధ మండపం, స్వామివారి బంగారు ధ్వజ స్థంబాలను వివిధ రకాల పరిమిళ పుష్పాలతో రంగు రంగుల విద్యుత్ దీపాలతో, అరటి బొద్దెలు, మామిడి తోరణాలతో, శోభాయమానంగా అలంకరించారు. అనంతరం 108 పాలకళాశాలతో అభిషేకం నిర్వహించారు. తరువాత సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయకస్వామిని వివిధరకాల పరిమిళ విదేశ పుష్పాలతో రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన కల్పవృక్ష వాహనంపై ఉంచి కాణిపాకం గ్రామ మాడ





వీధుల గుండా మంగళ వాయిద్యాలు చెక్కభజనలు, కోలాటాలు, విచిత్ర వేశాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల నడుమ వైభవంగా ఊరేగించారు. ఆలయంలో ఉదయం నుంచే కేరళ వాయిద్యాలు, నృత్య ప్రదర్శనలు నడుమా ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆలయ ఈఓ పెంచల కిషోర్ ఆద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ ఎఈఓలు రవీంధ్ర బాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ప్రసాద్, ధనపాల్, సూపరింటెండెంట్లు వాసు,కోదండ పాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిట్టిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు,ఎన్. సోమశేఖర్, సహాయక అర్చకులు, ధర్మేశ్వర్ గురుకుల్,





గణేష్ గురుకుల్, శ్రీనివాసఆచార్యలు, బాలసుబ్రమణ్యం, శివకుమార్, ఉన్నికృష్ణ, రవిలతోపాటు వేదపండితులు, లతో పాటు ఆలయ అధికార్లు, ఆలయ సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పలువురు భక్తులు, ఆలయ ఉభయదార్లు పాల్గొన్నారు.





# 5 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### 15మంది స్మగ్లర్లు అరెస్ట్, రెండు కార్లు సీజ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా సానిపాయ అటవీప్రాంతంలో 15 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, 15మంది స్మగ్లరును టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి స్మగ్లింగ్‌కు ఉపయోగించిన రెండు కార్లను సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్‌హెడ్ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో ఆర్‌ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ అన్నమయ్య జిల్లా సానిపాయ, వీరబల్లి ప్రాంతంలో కూంబింగ్ చేపట్టింది. అప్పయ్యగారిపల్లి అటవీప్రాంతంలో చేరుకునే సరికి అక్కడ రెండుకార్లు కనిపించాయి. వాటిని సమీపించడంతో కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను కార్లలోకి లోడ్ చేస్తూ కనిపించారు. దీంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిని చుట్టుముట్టగా పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే వారిని వెంబడించి 15 మందిని పట్టుకున్నారు. వాహనాలు తనిఖీ చేయగా 15 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు. వాహనాలు, దుంగలతో సహా వారిని తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. డీఎస్పీ వి.శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్‌లు విచారించారు. సీఐ సురేష్‌కుమార్ కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించేందుకు సమష్టిగా పనిచేయాలి

### టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్

### శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పారిశుద్ధ్యానికి పెద్దపీట

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా పని చేయాలని టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వతేది



వరకు జరుగునున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలపై గురువారం సాయంత్రం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శాఖలవారీగా ఈఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బ్రహ్మోత్సవాలకు చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. ఈఓ మాట్లాడుతూ పారిశుద్ధ్యానికి పెద్ద పీట వేయాలని ఆయన వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సమయంలో మాడ వీధులను పరిశుభ్రంగా ఉంచేందుకు అదనంగా అవసరమైనంత సిబ్బందిని తీసుకోవాలని ఆదేశించారు. గరుడ వాహనం రోజున సీనియర్ అధికారులకు మాడవీధుల్లో విధులు కేటాయించి భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయాలను సేకరించాల న్నారు. గ్యాలరీలల్లోని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్స వాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమలలో అవసరమైన మేరకు వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా తిరుపతిలో కూడా ప్రత్యేక పార్కింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. నాదనీరాజనం వేదికపై పేరొందిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. దాదాపు 3500 మంది శ్రీవారి సేవకులను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సమర్థవంతంగా పని చేసే శ్రీవారి సేవకులను గుర్తించి బ్రహ్మోత్సవాల్లో వారి సేవలను వినియోగించుకోవాలని ఆదేశించారు. పోలీసులతో సమన్వయం చేసుకుని కామన్ కమాండ్ సెంటర్ ద్వారా తిరుమలలోని భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. చిన్న పిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విరివిగా చేపట్టరన్నారు. 4వేల సీసీ కెమెరాలతో పాటు అదనంగా అవసరమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. శ్రీవారి మెట్టు, అలిపిరి నడకమార్గాల్లో మరింత అప్రమత్తంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ విభాగంలో సమస్యలు తలెత్తకుండా సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. భక్తులు స్వామివారి వాహన సేవలను వీక్షించేందుకు ఎస్వీబీసీ ద్వారా హెచ్‌డీ క్వాలిటీ ప్రసారాలు అందించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన అంబులెన్సులు, మెడికల్, పారా మెడికల్ బృందాలను సిద్ధం ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, సీఈ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## శ్రీకాళహస్తిలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ లో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 60 వవారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమంను పవన్ కళ్యాణ్ ఆశయాలు కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి తొట్టంబేడు మండలం ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మహేష్ , ప్రదీప్ కుమార్, మనీ, కల్లిపూడి వెంకటేష్, ముని చంద్ర, సాయి, యాసీన్ భాష, రాజా, కత్తిమని, సుబ్రహ్మణ్యం, వీర మహిళలు బత్తెమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు ఇద్దరు డాక్టర్ రాక



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు ఇద్దరు డాక్టర్లు వచ్చినట్లు ఇన్చార్జి వైద్యులు డాక్టర్ లక్ష్మీపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సర్జన్‌గా పుత్తూరు నుండి కార్వేటి నగరం బదిలీపై డాక్టర్ శ్రీకాంత్ వచ్చారు. అదేవిధంగా డెంటల్ డాక్టర్ గ గూడూరు ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తూ కార్వేటినరం డిటిహెచ్ గా మోహనా వచ్చారు. వీరికి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శృతి భాగ్యం, శృతి, కీర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాత్రి స్వామివారి చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగించారు భక్తులు కర్పూర హారతిలిచి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కళలను చిదిమేస్తుంది - బిస్పి సురేష్



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** పుంగనూరు నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ వసంతపల్లి సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వైద్య విద్యను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల నుంచి దూరం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర పూర్వకంగా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు డాక్టర్లు కావాలన్నా కళ కలగానే మిగిలిపోతుంది. రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా రావలసిన హక్కులు కూడా కోల్పోతున్నారు. ఉద్యోగ అవకాశాలు దూరం అవుతున్నాయి. పి పి పి దానం లంచాల కోసం తమ సామాజిక వర్గ అభివృద్ధి కోసమే అమలు చేస్తున్నారు"అని ఆయన తీవ్రంగా విమర్శించారు. తాజాగా కూటమి ప్రభుత్వం పది మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయాలా క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణమని పుంగనూరు నియోజకవర్గం ఇన్చార్జి వసంతపల్లి సురేష్ మాట్లాడారు"ప్రజల ఆస్తులు 63 సంవత్సరా ల పాటు ప్రైవేట్ వ్యక్తులకు లీజుకివ్వడం, మెడికల్ సీట్లు కోట్ల రూపాయలకు అమ్ముకోవడం జరుగుతుందని. మంత్రి నారాయణ వంటి ప్రవేట్ విద్యాసంస్థలు నడిపే వారికి మెడికల్ కళాశాలలను దార దత్తం చేయడానికే ఈ కుట్రఅని ఆయన ఆరోపించారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలను అన్ని విధాలా ఆదుకుంటాం : ఎమ్మెల్యే ఆరణి




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వివిధ లోపాలతో ఇబ్బందులు పడుతున్న పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. టిపిపియం స్కూల్లో గురువారం పిల్లలకు నిర్ధారణ క్యాంపు పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరై క్యాంపును ప్రారంభించారు. ప్రత్యేక అవసరాల పిల్లలను ఆదుకోవడంలో భాగంగా ప్రతి సంవత్సరం మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ ను ప్రభుత్వం నిర్వహిస్తోందనీ చెప్పారు. గత ఏడాది నిర్వహించిన క్యాంపులో 659 మందికి ఉపకరణాలు అందించినట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాల అవసరమైన వాళ్ళు ఈ నెల 16 వరకు అధికారులు కలిసి పొందాలని సూచించారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు ఇచ్చే అలవెన్స్ ను మూడు వేల నుంచి ఆరు వేలకు పెంచినట్లు చెప్పారు. అలాగే దివ్యాంగులకు డిజేబుల్ పెన్షన్ ను నాలుగు వేల నుంచి ఆరు వేలకు, ఐదు వేల నుంచి పదిహేను వేలకు పెంచి ఇస్తున్నట్లు తెలియజేశారు. వినికిడి లోపం, దృష్టి లోపం ఉన్న వారికి విద్యాపరంగా ఆటంకం కలగ కుండా ట్యాబ్స్ ను ప్రభుత్వం అందించిందని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న సాయాన్ని ప్రత్యేక అవసరాల పిల్లలు, దివ్యాంగుల తల్లితండ్రులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ గౌరీ శంకర్ రావు, డివైఈవో ఇందిరదేవి, ఎంఈఓ బాలాజీ, ఐఈడి కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మురుగన్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆదాయానికి గండి

### - దేవస్థానం ధర్మకర్తలమండలి మాజీ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో నిర్వహిస్తున్న సానిటరీ కాంట్రాక్టు అర్ధాంతరంగా రద్దు చేసి, కొత్త కాంట్రాక్టరుకు అధిక మొత్తానికి, అధిక శాతానికి టెండర్ కట్టబెట్టి రెండేళ్లలో 10 కోట్లు రూపాయలు పైగా ముక్కంటి రాబడికి గండిపడేలా చేసే విధానం ఎంతవరకు సమంజసం అని దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు ప్రశ్నించారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో గడువుకు ఏడాదికి ముందే టెండర్ ను రద్దుచేసి కొత్త ఏజెన్సీకి టెండర్ అధిక మొత్తంకు అప్పగిస్తున్న వైనం గమనిస్తే ముక్కంటి హుండీ రాబడి కి ఎసరు పెట్టే విధానం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సానిటరీ టెండర్ విభాగంలో జరుగుతున్న దోపిడీ విధానాన్ని పరిశీలిస్తే గతంలో సానిటరీ టెండర్ ను యశ్వంత్ ఎంటర్ప్రైజెస్ వారు ఒక్క మాసం కు 36 లక్షలు 99 వేలకు టెండర్ దక్కించుకొని పనులు నిర్వహిస్తున్నారని, వారికి వచ్చే ఆగస్టు 26 వరకు గడువు కూడా ఉందని గుర్తు చేశారు. అయితే ఆలయ ఈవో బాపిరెడ్డి ఆగమేఘాల మీద టెండర్ కు మరో ఏడాది గడువు ఉన్నప్పటికీ కొత్త టెండర్ నిర్వహించి శానిటరీ టెండరును పద్మావతి ఎంటర్ప్రైజెస్ కు 76 లక్షలు 66 వేలకు ఖరారు చేయడం గమనించదగ్గ అంశం అన్నారు. అంటే పాత టెండర్దారుడు కంటే ప్రస్తుతం టెండర్ దారుడుకు 40 లక్షలు అధికంగా ఒక నెలకు చెల్లించాలన్నారు. మరోవైపు టెండర్ను నాలుగున్నర శాతం అధికం కు అప్పగించడానికి అంగీకరించడం, మరోవైపు దీనికి 18 శాతం జీఎస్టీ కలుపుకుంటే ఒక నెలకు 94 లక్షలు 51 వేలు రూపాయలు సానిటరీ టెండర్ లోనే దేవస్థానం నిధులు వెచ్చించాల్సి వస్తుందన్నారు. గత టెండర్ తో పోలిస్తే ప్రస్తుత టెండర్దారునికి నెలకు 40 లక్షలు చొప్పున ఏడాదికి నాలుగు కోట్ల 80 లక్షలు, రెండేళ్లకు 10 కోట్లు మేరకు చెల్లించాలని, వీటికి హెచ్చింపు శాతం, జీఎస్టీ కలుపుకుంటే ఏడాదికే 12 కోట్లు పైగా చెల్లించాల్సి వస్తుందని ఇంత భారీ స్థాయిలో టెండర్ అప్పగించడం గమనిస్తే దీని వెనుక మతలబు ఏమిటో? కాంట్రాక్టర్ల జేబులు నింపే విధంగా ఉన్న ఈ విధానం సహేతకం కాదన్నారు. ఎక్కడైనా రీ టెండర్ జరిగితే ప్రస్తుతం ఉన్న టెండర్ కన్నా తక్కువకు వచ్చేలా చేస్తారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం టెండర్ కన్నా మూడు రెట్లు పెరిగే విధంగా చేయడం గమనిస్తే నిలువు దోపిడి విధానం బట్టబయలైందన్నారు. ఆలయ ఈవో, దేవాదాయ శాఖ అధికారులు, పాలకులు భగవంతునికి భక్తులు మధ్య అనుసంధాన కర్తలు వ్యవహరిస్తూ భక్తులు దేవుడుకి సమర్పించే కానుకలు రూపేణా సమకూరే ఆదాయాలను ప్రతి పైసాకు జవాబుదారితనం ఉండే విధంగా బాధ్యతగా పనిచేయాల్సి ఉందని, ఆ దిశగా ప్రస్తుత వ్యవహారం లేకపోవడం శోచనీయమన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్రెడ్డి హుండీ ఆదాయం గణనీయంగా పెరిగిందని చెప్తూ ఆలయాదాయం పెరుగుతున్నప్పుడు భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించాల్సి విధంగా చర్యలు చేపట్టాలని, అయితే ప్రస్తుతం ఒక సానిటరీ కాంట్రాక్టలోనే కోట్ల రూపాయలు దేవుడు సొమ్ములు కాంట్రాక్టర్ కు దోచిపెట్టె విధంగా జరుగుతున్న వ్యవహారాన్ని గమనించి వెంటనే ఈ టెండర్ను రద్దు చేయాలని పాత టెండర్ని కొనసాగించాలని అంజూరు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తీశ్వరుని ఆదాయాలను గండి కొట్టే విధానాలను శ్రీకాళహస్తి ప్రజలు, భక్తులు అందరూ వ్యతిరేకించాలని అంజూరు శ్రీనివాసులు కోరారు. సానిటరీ విభాగంలో ప్రస్తుతం ఉన్న 175 మంది కార్మికులే అధికమని, వారి సంఖ్యను పెంచినట్లు చూపించి దోచుకోవడం సరికాదన్నారు. రాబోయే సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ టెండర్లో కూడా భారీగా దేవుడు సొమ్ముకు గండిపడే విధంగా ఉందని, భక్తులు కానుకలను కాంట్రాక్టులకు దోచిపెట్టే విధానాలను వీడనాడి దేవుడు సొమ్ములను కాపాడుకుంటూ ప్రతి పైసా పారదర్శకంగా ఖర్చుయ్యే విధంగా విధానాలను అమలు పరిచేలా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ ఈవో బాపిరెడ్డి బాధ్యత తీసుకోవాలని దొడ్డిదారిన కాంట్రాక్టర్లకు దోచిపెట్టె ప్రస్తుత టెండర్ విధానాన్ని రద్దు చేయాలని అంజూరు శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## గూగుల్ అంబాసిడర్‌గా మహిళా వర్సిటీ విద్యార్థిని ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళ వర్సిటీలోని ఇంజనీరింగ్ విభాగంలో చదువుతున్న బీటెక్ విద్యార్థిని కుంచెల చంద్రిక గూగుల్ స్టూడెంట్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం వర్సిటీ వీసీ ప్రో వి ఉమ, రిజిస్టర్ ప్రో ఎం రజిని, డైరెక్టర్ ప్రో మల్లికార్జున, విభాగధిపతి ప్రో వి సరిత గూగుల్ అంబాసిడర్ గా ఎంపికైన విద్యార్థిని అభినందించారు. గూగుల్ టెక్నాలజీ పై స్వల్పకాలికలో అవగాహన శిక్షణ కార్యక్రమాల నిర్వహణతో చంద్రికకు ఈ అవకాశం లభించిందఅన్నారు.



# అందరికీ ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ ఉద్యోగం పొందడమే కాకుండా పలువురికి ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని సెట్విన్ సీఈవో మోహన్ కుమార్ స్పష్టం చేశారు. మై భారత్ చిత్తూరు ఆధ్వర్యంలో ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో స్టార్ట్ అప్ ఇండియాపై ఒకరోజు సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరుకాగా ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.మునిరత్నం, స్టార్టప్ సిఈఓ సి వంశీ కృష్ణ పాల్గొని సదస్సును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పెట్టుబడి అవకాశాలను ప్రారంభించిందని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా వ్యాపార అవకాశాలను ప్రభుత్వం తరపున అందజేసే రాయితీలను గురించి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ఎస్వియు స్టార్టప్ సిఈఓ సి వంశీ కృష్ణ విద్యార్థులకు పరిశ్రమలకు సంబంధించి జిల్లాలోని అవకాశాల గురించి వివరించారు. ఎస్వీసిఇ కళాశాల ఆచార్యులు డా.గౌతమీ మాట్లాడుతూ బ్యాంకుల రాయితీలు, పూచికత్తులేని రుణాలు ఏ విధంగా ఉండొచ్చు తెలియజేశారు. వ్యాపారం ప్రారంభించే ముందు ఎటువంటి జాగ్రత్తలు మార్గదర్శకాలు పాటించాలో ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.మునిరత్నం తెలిపారు. వ్యాపారంలో ఉండాల్సిన మెళకువలు విద్యార్థులకు మహర్షి అభ్యుదయ సేవ సంస్థ కె జ్ఞానశేఖర్ రెడ్డి తెలిపారు. అనంతరం సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు మై భారత్ జిల్లా తరపున యువజన అధికారికి ప్రదీప్ కుమార్ ద్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రాంతీయ గణాంకాధికారి ఎంజీ బాబు రెడ్డి, సిబ్బంది నాగరాజు, కృష్ణవేణి, పాల్గొన్నారు.



# ప్రజల క్షేమమే ప్రథమ కర్తవ్యం

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రం లోని ప్రజల క్షేమమే ప్రథమ కర్తవ్యంగా రాష్ట్రంలోని కూటమి ప్రభు త్వం, మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. తెలుగువారికి ఎప్పుడు.. ఎక్కడ.. ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ వారిని ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందనే విషయాన్ని మంత్రి నారా లోకేష్ గారు మరోసారి నిరూపించారన్నారు. నేపాల్ లో చెలరేగిన తీవ్ర ఆందోళనలు నేపథ్యంలో.. అక్కడ చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా రాష్ట్రానికి రప్పించేందుకు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రియల్ టైం గవర్నెన్స్ ద్వారా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తెలుగు ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారనే విషయం తెలిసిన వెంటనే కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి.. బాధితులతో నేరుగా మాట్లాడి వారిలో ధైర్యం నింపి.. సహాయ చర్యలను వేగవంతం చేశారన్నారు. నేపాల్ లోని ఇండియన్ ఎంబసీ అధికారులతో, ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ.. హెల్ప్ లైన్లను ఏర్పాటు చేసి తెలుగు ప్రజలు ఎక్కడెక్కడ ఉన్నారో గుర్తిస్తూ.. వారికి అవసరమైన సహాయం అందేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మంత్రి లోకేష్ చేపట్టిన చర్యల ఫలితంగానే నేపాల్ లో చిక్కుకున్న సుమారు 215 మంది పైగా తెలుగు ప్రజలను సురక్షితంగా తీసుకురావడానికి మార్గం సులువైందన్నారు. గతంలో కూడా కంబోడియాలో సైబర్ స్కాం ద్వారా చిక్కుకున్న యువకులను రక్షించారని, ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న వారిని, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని కాపాడి స్వస్థలాలకు రప్పించడంలో మంత్రి నారా లోకేష్ కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. ఇదే సమయంలో వైకాపా పార్టీ, ఆ పార్టీ అధినేత నుంచి కనీస స్పందన లేకపోవడం దారుణమన్నారు.

## శతాధిక వృద్ధుడు మృతి



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని జీలపాటూరు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు అరూరు రామయ్య మొదలియార్ (103) గురువారం తుది శ్వాస విడిచారు. 1922 జన్మించిన అయన ప్రకృతి ప్రేమికుడు గా,వృక్షాల పరిరక్షణలో ప్రత్యేక ఆసక్తి చూపించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.అనంతరం శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.ఆయనకు ఐదు మంది కుమారులు కలరు. 10 మంది మనవళ్ళు,మనవరాలు కలరు.

## కంచెను తొలగించిన తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి



**రేణిగుంట, మేజర్ న్యూస్:** మండలంలోని కృష్ణయ్య కల్వ గ్రామంలో ఉన్న డికేటీ భూమిలో ఏర్పాటు చేసిన కంచెను తొలగించిన రేణిగుంట మండలం తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి. గురువారం సంఘటన స్థలానికి చేసుకున్న ఆయన టీడీపీ సీనియర్ సుబ్రహ్మణ్యం రెడ్డి పరిశీలించి శ్మశానవాటికకు దారికి అసౌకర్యం ఉందని గ్రహించి కంచెను తొలిగించి మార్గాన్ని సులభతరం చేశారు. రెవిన్యూ అధికారులు, టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డికి స్థానిక గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ముత్యాలమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండల ఆలత్తూరు పంచాయతీ వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో నూతనంగా నిర్మించిన విమాన గోపురం మరియు శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మరియు శ్రీ వినాయక స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహా కుంభాభిషేక గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలత్తూరు గ్రామ వాస్తవ్యులు రమణయ్య శెట్టి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది అలాగే మూడురోజులు నిత్య అన్నదానం రమణయ్య శెట్టి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు పరిసర గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాత శ్రీ రమణయ్య శెట్టి దంపతులను గజమాల దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జనార్దన్ రెడ్డి, గురుస్వామి సుబ్రహ్మణ్యం రెడ్డి, చిరంజీవి రెడ్డి, పురంధర్, నాగరాజు ఆచ్చరి, మూలవిరాట్ ప్రభదాత విజయులు రెడ్డి, మోహన్ శెట్టి, మనోహర్ రెడ్డి, సుధాకర్,శేఖర్ రెడ్డి, మునింద్ర బాబు, చిరంజీవి, దయానిధి, ఎ.గురుస్వామి రెడ్డి, డి. గురుస్వామి రెడ్డి,ప్రకాష్, గోవర్ధన్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.





## ఉత్తమ ఉపాధ్యాయుడు ఇర్ఫాన్ బాషాకు ఘన సన్మానం

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడు పురస్కారం అందుకున్న ఎల్లలచెరువు ఇర్ఫాన్ బాషా ను ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఉర్దూ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రొంపిచెర్ల మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ ఉపాధ్యాయులుగా గత 27 సంవత్సరాలుగా పనిచేస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. విద్యార్థుల బాగు కోసం అహర్నిశలు కృషి చేసి ఆయనను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎంపిక చేయడం ఉపాధ్యాయ లోకము హర్షించదగిన విషయము ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాత, మహమ్మద్ అలీ, ఎస్ఎంసీ చైర్మన్ ఖాదర్ బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరమేశ్వరుని సేవలో ప్రభుత్వ విప్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, కుటుంబ సభ్యులతో కలిసి గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం సాదరంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటం, శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనము అందించారు. కార్యక్రమంలో దేవస్థానం ఫోటోకాల్ ఏఈవో మోహన్, విద్యాసాగర్ రెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్వో రవి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# తెదేపా కొత్త కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లె మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయంను పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ప్రారంభించారు.గురువారం ఉదయం ఈ సందర్భంగా పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులు మురళీ మోహన్‌కి స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. టిడిపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించి నూతన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పార్టీ జెండాను ఎగురవేసి. అనంతరం తవణంపల్లె మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశమై సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ భవిష్యత్తులో నాయకులు కార్యకర్తలు, ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా తవణంపల్లె మండల పార్టీ కార్యాలయం నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త ఈ కార్యాలయాన్ని ప్రజలకు అండగా నిలిచే వేదికగా ఉపయోగించాలి" అని ఆయన పేర్కొన్నారు. నూతన కార్యాలయం ఏర్పాటుతో మండలంలో పార్టీ శక్తి మరింత బలపడుతుందని, గ్రామస్థాయిలో టిడిపి పునాదులు మరింత పటిష్ఠ పరిచేలా ప్రతి నాయకులు, కార్యకర్త కలిసి పని చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు,బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మధుకుమార్ యాదవ్, క్లస్టర్ ఇంఛార్జ్ సునీల్ చౌదరి, మోహన్ నాయుడు,బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిట్టెమ్మ, నాయకులు పట్నం గోపి, రంజిత్ రెడ్డి, వల్లెరు జయప్రకాష్ మరియు మండల నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్‌సిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం పట్టణంలోని డాక్టర్ వైయస్సార్ విగ్రహం వద్ద వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ సుశీల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగింది. ఈ నేపథ్యంలో వైయస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిరంజన్ రెడ్డి, బెల్ట్ రమేష్, మస్తానమ్మ తదితరుల సమక్షంలో వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సుశీల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి బలోపేతం చేయడంలో ఎంపీ మిథున్ రెడ్డి కీలక భూమిక పోషించినట్లు గుర్తు చేశారు. జిల్లాలో వైఎస్ఆర్ సీపీకి పట్టుకొమ్మగా నిలిచిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తనయుడు మిథున్ రెడ్డి రానున్న కాలంలో మళ్లీ వైఎస్ఆర్‌సిపి పార్టీని అధికారం తీసుకురావ డానికి పార్టీ శ్రేణులు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పురప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్, మస్తానమ్మ, శ్రీరాములు రెడ్డి, రాబర్ట్, శ్రీధర్ రెడ్డి, పలని, గురుప్రసాద్, ఎంపీ రవి, మాణిక్యం, జోసఫ్, పూలపలని, జయ, సర్పంచ్ శేఖర్, బాలకృష్ణ, సురేష్, సుధాకర్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** బి.ఎన్.కండ్రిగ మండల అధ్యక్షుడు కె.మణి నాయుడు ఆధ్వర్యంలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి జన్మదినాన్ని బిఎన్‌కండ్రిగ మండలంలో వైఎస్ఆర్‌సిపి నేతల ప్రజాప్రతినిధులు, యువత, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యవేడు ఇంచార్జ్ నూకతోట రాజేష్, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి భేరేంద్ర రాజు, భానుప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. వారు కేక్ కట్ చేసి, బాణాసంచా నడుమ వేడుకలను ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉగ్గుముడి గురునాథం, క్రియాశీలక కార్యదర్శి గోపాల్ రెడ్డి, విభాగం రవిరెడ్డి ,సాయి నాయుడు ,వైస్ ఎంపీపీ బాబు రెడ్డి,దేవదాసు రెడ్డి, మాజీ సర్పంచ్ గురవయ్య జిల్లా క్రియాశీలక అనుబంధ విభాగల నాయకులు జయచంద్రనాయుడు సుదర్శన్‌నాయుడు, కారణి రమణయ్య, వెంకటేశ్వర్లు, ప్రసాద్, నాగూర్, ప్రసాద్, అశోక్, సురేష్ బాలయ్య, రమేష్ నాయుడు, పెంచలయ్య, యాకోబు, చంద్రారెడ్డి సుధీర్, సర్పంచ్ కిష్టయ్య, కత్తి సురేష్ లక్ష్మీపతిరెడ్డి, దేవాదాసు రెడ్డి, పరంధామయ్య, చీకోలు అశోక్,మిథున్ రెడ్డి ఫాలోవర్ కిరణ్ యాదవ్,కారణి వెంకటేష్ హేమంత్, కత్తి శివ, సిద్దేశ్వర్, మురళి, కిక్ వెంకి శేఖర్, బి.ఎన్ కండ్రిగ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎంపీ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న ఆప్తులకు ఆపన్న హస్తానందించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందించి, బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచారు. చిత్తూరు నియోజకవర్గం మిట్టూరుకు చెందిన కుసుమ, రామభద్రాపురం పంచాయతీకి చెందిన శరత్‌లు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలై చితికి పోయారు. వైద్యం చేయించుకునేందుకు కూడా స్థోమత లేక ఇబ్బంది పడుతున్న బాధితులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును ఆశ్రయించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. బాధితులు కుసుమకు లక్ష రూపాయలు, శరత్‌కు 40 వేల రూపా యలు చెక్కును బుధవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో అందించి ఆదుకున్నారు.



## నీటివృథాను పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దయల్లకుంట్ల గ్రామపంచాయతీ చిప్పిలవారిపల్లి నందు ప్రజలు తాగునీటి కోసం కటకటాలాడుతుంటే అధికారులేమో నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే బోర్ వేసి ఏడాది గడిచిన ఇప్పుడు వరకు పైపులైన్ వేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మంచినీటి సమస్య పైన గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరణ అడగ్గా ప్రస్తుతం నేను ట్రైనింగ్‌లో ఉన్నానని, వచ్చిన వెంటనే తయారు చేయిస్తానని ఆయన తెలియజేశారు. అయితే అప్పటి వరకు ప్రజలు మంచినీళ్లు ఏకా అవసరం పడుతారా అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు. కావున వెంటనే సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



## జగన్..ఇక నువ్వు మారవా? తీరు మార్చుకోకపోతే 2029లో ఒక్క సీటు కష్టమే

### చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మండిపాటు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష




హోదా కూడా ఇవ్వకుండా, కేవలం 11 సీట్లకే పరిమితం చేసినా.. ఇంకా తన తీరు మార్చుకోకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై నిత్యం విషం చిమ్మడం అతని నీచ మనస్తత్వానికి నిదర్శనమని టిడిపి సీనియర్ నాయకుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మండిపడ్డారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజున అనంతపురంలో జరిగిన "సూపర్ సిక్స్- సూపర్ హిట్"సభ బంపర్ హిట్ అవ్వడాన్ని చూసి జగన్ ఓర్చుకోలేకపోయాడని దుయ్యబట్టారు.ఓవైపు కార్యక్రమం జరుగుతుండగానే ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వంపై తన అసహనాన్ని మొత్తం వెల్లగక్కడం చూస్తుంటే.. అతని మానసిక స్థితిపై అనుమానం కలుగుతుందన్నారు.అతని ఐదేళ్ల పాలనలో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేశారని చెప్పారు.కానీ ఏ ఒక్క మెడికల్ కళాశాల కూడా పునాది స్థాయి మించలేదన్నారు. ప్రస్తుత కూటమి పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు ఆ కళాశాలలను పిపిపి విధానంలో పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లను టెండర్లకు పిలవడం జరిగింది.అయితే జగన్ తాము తిరిగి అధికారంలోకి వచ్చాక ఆ టెండర్లను రద్దు చేస్తామని చెప్పడం, కాంట్రాక్టులను బెదిరించడం అతని అజ్ఞానానికి పరాకాష్ట అన్నారు. రైతులకు తగిన యూరియాను ప్రభుత్వం అందుబాటులో ఉంచింది. అయినా తన పత్రికలో, టీవీలో యూరియా అందుబాటులో లేదని ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఇదే విధంగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తే 2029 లో అతను ఎమ్మెల్యేగా గెలవడం కూడా కష్టమే అని స్పష్టం చేశారు.అనంతరం పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రజానాయకుడు కాదని, ఒక ముఠా నాయకుడని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక మెడికల్ కళాశాలల కాంట్రాక్టులను రద్దు చేస్తామని బహిరంగంగా బెదిరించిన దానికి అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. జగన్‌కు పిపిపి విధానం పట్ల ఏమాత్రం అవగాహన లేదన్నారు. ఓవైపు నేపాల్‌లో మన రాష్ట్రానికి చెందిన 217 మంది ఇరుక్కుని ఉంటే.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనంతపురంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమానికి హాజరవ్వకుండా, ఉదయం నుంచి రాత్రి వరకు అక్కడి తెలుగువారిని రాష్ట్రానికి రప్పించడంలో నిమగ్నమై సఫలీకృతుడయ్యారన్నారు. ప్రతిపక్ష పార్టీ అధినేతగా నువ్వు నీరో చక్రవర్తి లాగా వ్యవహరించడం చూస్తుంటే ప్రజలపై నీకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. 5 ఏళ్లలో ఎన్నికల మేనిఫెస్టోను పూర్తి చేయాల్సి ఉండగా, కేవలం 15 నెలల్లోనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసిందన్నారు. రాజకీయాల్లో ఎవరైనా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలన్నారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఇకనైనా తన భాషను, తను వ్యవహరించే తీరును మార్చుకోకపోతే రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు.

## ఘనంగా మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలోని నీర్పకోట చెంగాలమ్మ పరమేశ్వరి దేవాలయం ఎదురుగా నున్న ఆంజనేయ స్వామి దేవాలయం నందు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను, మండల వైఎస్ఆర్‌సిపి పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచ్ సంఘం అధ్యక్షులు ఆరణి విద్యానందా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, ఆంజనేయస్వామి వారికి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. మిథున్ రెడ్డి చిన్న వయస్సులోనే మంచి పేరు తెచ్చుకున్నారని, ఓర్వలేక కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని అన్నారు. త్వరలోనే కడిగిన ముత్యంలా బయటకు వస్తారని, రానున్న



రోజుల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేరోజు తొందరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ వెంకటమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## అశుభ గ్రహాధిపతి జగన్ రెడ్డి :డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** వాళ్ళు సచ్చి పోవాలి, వీళ్ళు సచ్చిపోవాలి, అది నాశనం కావాలి,దాన్ని పడ గొట్టేస్తా, దీన్ని పడగొట్టేస్తా అని ఎప్పుడూ అపశకునం మాటలు మాట్లాడే జగన్ రెడ్డి విశ్వంలో అశుభ గ్రహానికి అధిపతిలా ప్రవర్తిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. నాడు ఎన్నికలు సందర్భంగా ఎన్డీయే కూటమి ప్రకటించిన విధంగానే సూపర్ సిక్స్ పథకాలు అన్నీ కూడా అర్హులైన వారికి అందజేసి, సూపర్ సక్సెస్ అయిన సందర్భంగా నిన్నటి రోజు అనంతపురంలో నిర్వహించిన సభకు ప్రజలు లక్షలాదిగా తరలి రావడాన్ని చూసి ఓర్చుకోలేక జగన్ రెడ్డి మతి భ్రమించి శాపనార్థాలు పెడుతున్నాడని, అతని నోటి వెంట అశుభాలు తప్ప శుభ వాక్యాలు రావని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీలు నిర్మాణం సాకుగా చూపి వివిధ సంస్థల నుండి పొందిన రుణాలను దారి మళ్ళించి తమ సొంత అవసరాలకు వాడుకొని, మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిన ఘరానా మోసగాడు జగన్ రెడ్డి అని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు చొరవతో కేంద్ర ప్రభుత్వం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగ అవసరాలు కోసం మునుపెన్నడూ లేని విధంగా యూరియాను కేటాయించడం, దానిని సకాలంలో అన్న దాతలకు అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంటే,లేని యూరియా కొరతను సృష్టించి జగన్ రెడ్డి రైతు లలో గందరగోళం ఏర్పడేలా చేయాలనుకోవడం దుర్మార్గపు చర్య అని తీవ్రంగా ఆరోపించారు. కనీస మానవతా విలువలు కూడా లేకుండా ఎదుటి వారి మరణాన్ని కోరుకునే జగన్ రెడ్డి నిన్నటి రోజు చంద్రబాబు, పవన్, అచ్చెన్నాయుడులు చనిపోవాలని కోరుకోవడం అతని రాక్షస మనస్తత్వాన్ని తెలియజేస్తున్నదని ఆరోపించారు. ఒకరి మరణాన్ని కోరుకోవడం కన్నా, పది మంది బ్రతకాలని కోరుకునేలా జగన్ రెడ్డి తన బుద్ధి మార్చుకోవాలని హితవు పలుకుతూ, ఇదే విధంగా ప్రవర్తిస్తే రాబోయే రోజులలో ఇప్పుడు ఉన్న పదకొండు కూడా లేకుండా పోయే పరిస్థితులు ఎదురైనా ఆశ్చర్యం లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి,వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఎసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారా యణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం సహకారంతో గురువారం నవజీవన్ ఆర్గనైజేషన్ -సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో " ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును నాయుడుపేట లోని "ప్రభుత్వ డిగ్రీ కళాశాల" లో నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ కె. బాలాజి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువత కు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకోవచ్చని, చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు. హెచ్.ఐ.వి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు, హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అలాగే పరీక్షలు చేయించుకున్న వారి






వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని తెలిపారు. హెచ్.ఐ.వి /ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి /ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్త లు తీసుకోవాలి, హెచ్.ఐ.వి /ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి /ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలియజేశారు. మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం 13 మంది నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణకుమారి, లెక్చరర్లు, ఓ.ఆర్.డబ్ల్యూలు టి.శ్రావణి, యమ్.సాయిలక్ష్మి, ఎ.యన్.యమ్- జి. శ్రీ లత, పి.ఇ లు మరియు 65 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల నిరసన పోరు

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఏపీపీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారం కొరక డి ఎ,12 పిఆర్సి 11 పిఆర్సి అరియర్స్ మంజూరు కొరకు ఏపీటీఎఫ్ మండల శాఖ తరపున మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విరివిగా పాల్గొని నిరసన కార్యక్రమం ను జయప్రదం చేశారు. ఈ సందర్భంగా తవన%శీ%పల్లి మండలంలోని జడ్పీహెచ్ఎస్ తవన%శీ%పల్లి పాఠశాలలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జగదీష్, ఆధ్వర్యం లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. జడ్పీహెచ్ఎస్ కాలేపల్లి లో ప్రధానకార్యదర్శి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. చిత్తూరు నగరం లో జరిగిన నిరసన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ గౌరవ ఆధ్యక్షులు ముక్తార్ పిడివి కండ్రిగ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో జరిగిన నిరసనకార్యక్రమం లో గౌరవ సలహాదారు గోపినాథ్ పాల్గొన్నారు. జిల్లా లోని వివిధ మండలాల్లోని పాఠశాలల్లో పెద్ద ఎత్తున నాయకులు వేణు, కృష్ణమూర్తి, లక్ష్మీపతి, నవీన్, శివశంకర్, లోకేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చౌడేపల్లి నందు మండలంలోని మోడల్ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తరల్ కార్యక్రమంలో భాగంగా 3,4,5 తరగతులకు సంబంధించిన మెటీరియల్ ను స్టేట్ కోఆర్డినేటర్ గోపి నాయక్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి తిరుమలమ్మ,తరల్ మండల కోఆర్డినేటర్ మురళి, సి ఆర్ పి సుబ్రహ్మణ్యం, మండల పరిషత్ పాఠశాల గోసుల కురపల్లి,పందిళ్ళపల్లి, పరికిదొన,చౌడేపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



## డీగ్రీ ప్రవేశాలపై వీడని మిస్టరీ

**- సీట్లు కేటాయింపు లేకపోవడంతో**

**అయోమయ పరిస్థితుల్లో విద్యార్థులు తల్లిదండ్రులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఉన్నత విద్యామండలి నిర్లక్షానికి విద్యార్థులు నరకం అనుభవిస్తున్నారు. 10వ తేదీన సీట్ల కేటాయింపు చేస్తామన్న అధికారులు ఇప్పటి వరకు ఊసే ఎత్తకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. దరఖాస్తు చేసుకునే క్రమంలో ఆన్లైన్ ఇబ్బందులు ఎదుర్కొన్న విద్యార్థులు ఇప్పటికీ సీట్ల కేటాయింపులో ఉన్నత విద్యామండలి అలసత్వం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం డిగ్రీ అడ్మిషన్లు సక్రమంగా చేపట్టలేని కూటమి సర్కార్ విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తోందని వాపోతున్నారు. గత నాలుగు నెలలుగా డిగ్రీ ప్రవేశాల కోసం ఎదురు చూసిన విద్యార్థులకు ఇప్పటికీ ప్రవేశాలు, సీట్ల కేటాయింపుపై స్పష్టత రాకపోవడంపై మండిపడుతున్నారు.

## యూరియా పంపిణీ

**గుడిపాల, మేజర్ న్యూస్:** మండలంలోని పేయనపల్లి రైతు సేవా కేంద్రంలో గురువారం ఎడిఎ ఉమ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా పేయనపల్లి రైతు సేవా కేంద్రానికి 150 బస్తాలు యూరియా వచ్చిందన్నారు.ప్రతి రైతుకు ఒక్కొక్క బస్తా చొప్పున యూరియా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సంగీత, వీఆర్వో భవదీప్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయిజ పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** చిత్తూరు నగరంలోని స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ప్రజలు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాన్ని జత చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలన్నారు.

## ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను రొంపిచెర్ల లోని జీ.కే ఫంక్షన్ హాల్ లో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. పుట్టిన రోజు కేక్ ను ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి లు కట్ చేశారు. అలాగే స్వీట్ లు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఎంపీ పై అక్రమ మద్యం కేసును బనాయించడం కూటమి నాయకులకు తగదన్నారు. రాజకీయాల్లో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మచ్చ లేకుండా పనిచేశారని తెలిపారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం పై ఉన్న ప్రజాదారణ చూసి ఓర్వలేక అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పెద్దిరెడ్డి కుటుంబానికి తామంతా అండగా ఉంటామని తెలియజేశారు. అనంతరం రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కరీముల్లా, వైఎస్ఆర్సీపీ నాయకులు చెంచురెడ్డి, డాక్టర్ శ్రీనాథ్, సలీం బాషా, అల్లాబక్షు, మహబూబ్ బాషా, యుగంధర్ రెడ్డి, సిద్ధరామి రెడ్డి, కోటా వెంకటరమణ, కమలాకర్ రెడ్డి, శ్రీనాథ నాయుడు, హరిక్రిష్ణా రెడ్డి, బాలాజీ, మంజూర్, రామనారాయణ రెడ్డి, రాజా సాహెబ్, గురు, బావాజీ సాహెబ్, ప్రశాంత్ రెడ్డి, వెంకట రత్నం, సుధాకర్ రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో పార్లమెంట్ సభ్యుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలో వేలసివున్న అభీష్టత మృత్యుంజయ స్వామి వారి దేవస్థానం నందు స్థానిక సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భారీ కేక్ కట్ చేసి బస్టాండ్ యువ నాయకుడు నడిబొడ్డిన మిద్దింటి కిషోర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు వెయ్యి మందికి అన్నదానం ఏర్పాటు చేశారు.అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు, వైకాపా మండల అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జంగాలపల్లి వెంకటరమణ, వైస్ ఎంపీపీలు సుధాకర్ రెడ్డి, నరసింహ యాదవ్, మాజీ బోయకొండ గంగమ్మ దేవస్థానం చైర్మన్ మిదిండి శంకర్ నారాయణ,విండో మాజీ చైర్మన్ రవి చంద్ర రెడ్డి, మాజీ ఎంపీపీలు రుక్మిణమ్మ, అంజిబాబు, ఎంపీటీసీ తొండ



శ్రీరాములు, సర్పంచులు ఓబుల్ రెడ్డి, శంషీర్ భాషా, కృష్ణారెడ్డి, రఘురామిరెడ్డి, భాగ్యవతి, సరస్వతమ్మ, నాయకులు పరికిదొన బాబు, హరినాథ్, మోహన్ బాబు, బోయకొండ డిష్ సూరిబాబు, లడ్డు రమణ,గ్రంథం మంజునాథ్, సుబ్రహ్మణ్యం, దుర్గ సముద్రం చెంగారెడ్డి, దుర్గ సముద్రం అమర్నాథ్, కాటిపేరి రాజారెడ్డి, గిరి, అల్తాఫ్, అనీష్, అనుప్రియ, సునీత, ఉత్తరాది,శెట్టిపేట శంకరప్ప, చిట్టిడ్డిపల్లి కిష్టప్ప, రమేష్, గిబాబు, మండల ఎక్స్ అఫిషియో సభ్యుడు షాదిక్ భాషా, చారాల మునిరాజ తదితరులు పాల్గొన్నారు.



## ముక్కంటి సేవలో జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి సరయు రాయ్ గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం సాదరంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం స్వామి అమ్మవార్ల శేష వస్త్రం, తీర్థప్రసాదాలు, చిత్రపటం, వేద పండితుల ఆశీర్వచనము అందించారు. కార్యక్రమంలో ఏపీ ఆర్ ఓ శ్రీనివాస్, రవి, ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్, పాల్గొన్నారు.

## కుప్పంలో ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**కుప్పం, మేజర్ న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కుప్పంలో వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ భరత్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పెద్దిరెడ్డి కుటుంబంపై కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగు రీతిలో బుద్ధి చెబుతారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజ్, మునిరాజు, మోహన్, భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టు పరిశ్రమ షెడ్డు మల్బరీ పంటలను తనిఖీ చేసిన ఎంపీడీఓ

**శాంతిపురం మేజర్ న్యూస్:** మండలములోని చెంగుబళ్ళ పంచాయతీ పరిధిలోని శివకురుబూరు గ్రామంలో ఉపాధిహామి పథకము నిధులతో నిర్మిస్తున్న పట్టు పరిశ్రమ షెడ్డులను,మల్బరీ పంటలను ఎంపీడీవో ఏ పీ ఆర్ కుమార్ తనిఖీ చేసి, పురోగతిని చూసి సంతృప్తి వ్యక్తం చేసారు. అధే విధముగా గ్రామంలో ఇంకనూ నిర్మాణములో వున్న గోకులం షెడ్డులను పరిశీలించారు. ఇంకనూ వివిధ దశలలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని ఉపాధిహామి సిబ్బందిని ఆదేశించారు. ఈ సంధర్భముగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిహామి నిధులతో ప్రభుత్వం అనుమతించిన వివిధ రకాల పంటలను పండించుకోనేందుకు నిధులు మంజూరు చేస్తోందని,ఈ అవకాశమును మండలములోని రైతులు సద్వినియోగము చేసుకోవాలని కోరారు. ఈ పరిశీలనలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్,టెక్నికల్ అసిస్టెంట్ శంకర్ జయప్ప పాల్గొన్నారు.



## విజయవాడకు బయలుదేరిన ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**తిరుపతి మేజర్‌న్యూస్ :** తిరుపతి నుంచి తిరుమల ఎక్స్ప్రెస్ లో విజయవాడకు బయలుదేరిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్‌కి ఘనంగా వీడ్కోలు పలికిన బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ వరప్రసాద్ తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి దీపక్ యాదవ్ చంద్రశేఖర్ పార్వతి



నాగోతు హరి నాయుడు నాగార్జున తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో 7 దేవస్థానాలకు ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించిన ప్రభుత్వం

–శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి దేవస్థానం, తిరుపతి.
– శ్రీ కుమార రామ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, సామర్లకోట, కాకినాడ జిల్లా.
–శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, అమలాపురం, అంబేద్కర్ కోనసీమ జిల్లా.
– శ్రీ వీరేశ్వరస్వామి వారి దేవస్థానం, మురమళ్ళ గ్రామం, అంబేద్కర్ కోనసీమ జిల్లా.
– శ్రీ అస్వర్థ నారాయణ, భీమలింగేశ్వర స్వామి వారి దేవస్థానం, ఏ.పప్పూరు గ్రామం, అనంతపురం జిల్లా.
– శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం, నందవరం గ్రామం, నంద్యాల జిల్లా.
– శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం, పొన్నూరు, గుంటూరు జిల్లా.

## ఆడబిడ్డలను తల్లి గర్భంలో హత్య చేస్తున్న దుర్మార్గులను శిక్షించాలి - సిపిఎం

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా కాళహస్తి ప్రాంతంలో తల్లి గర్భంలోని ఆడపిల్లలను అంతమొందిస్తున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సిపిఎం) తిరుపతి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నదను జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సమీక్షలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు మండలాల్లో వెయ్యి మంది మగ పిల్లలకు 629 మంది ఆడపిల్లలు ఉన్నారని గుర్తించడం జరిగిందన్నారు. జిల్లా సరాసరి 916 ఉండగా 287 మంది ఆడపిల్లలు ఈ ప్రాంతంలో తగ్గడానికి ప్రధాన కారణం స్కానింగ్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసి సంబంధిత వ్యక్తులకు చెప్పడం ఆసుపత్రిలో గర్భంలోని ఆడ శిశువులను అంతమొందించడం జరుగుతున్నది. ఈ దుర్మార్గానికి కారకులైన స్కానింగ్ సెంటర్ల వారిని గూడూరు,నాయుడుపేట ప్రాంతంలో నెలకొన్న ఆసుపత్రుల యజమానులను కనుగొని కఠినంగా శిక్షించాలని సిపిఎం కోరుతున్నదన్నారు.ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు ఈ విషయం సీరియస్ గా పట్టించుకోలేదనేది తేలుతున్నది. వారి బాధ్యత కూడా నిర్ధారించాలని కోరుతున్నామన్నారు. ఆడపిల్లలు తగ్గిపోవడం వల్ల సమాజంలో విపత్కర పరిస్థితులు ఏర్పడతాయని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. ఇప్పటికే మగ పిల్లలకు పెళ్లిళ్లు గాని పరిస్థితి ఏర్పడింది. సమాజం ముందుకు సాగకుండా అడ్డంకులు ఏర్పడడానికి ఈ పరిణామం తోడ్పడుతుంది. రాజకీయ పార్టీలు అధికార యంత్రాంగం మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు తగు చర్యలు తీసుకొని ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆడబిడ్డను బతకనిద్దాం, ఆడబిడ్డను చదవనిద్దాం, ఆడబిడ్డను ఎదగనిద్దాం అనే నినాదంతో ముందుకు సాగాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తోందన్నారు. దోషులపైన కఠిన చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం పూనుకొని పరిస్థితుల్లో ఆందోళనకు సిద్ధపడాలని కోరుతున్నామన్నారు.



## మేధా గురుదక్షిణామూర్తికి విశేష పూజలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మేధా గురుదక్షిణామూర్తి స్వామికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. దక్షిణామూర్తికి చందన, తైలాలు, క్షీరోధకాలతో అభిషేకాలు జరిపారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరణలు చేశారు. హారతులు ఇచ్చి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



## ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని గురువారం చిత్తూరు నగరం సంతపేట కరుమార్యమ్మ దేవాలయం వద్ద వైయస్ఆర్సీపీ రాష్ట్ర మోదిలార్ సంఘం అధ్యక్షుడు జ్ఞాన జగదీష్ ఆధ్వర్యంలో మిథున్ రెడ్డి ఆరోగ్యం సుభిక్షంగా ఉండాలని గురువారం 1116 కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథ చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ విజయానంద రెడ్డి విచ్చేశారు. అనంతరం సంతపేట కూడలిలో భారీకే కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. పేదలకు మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్, ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.






## టీటీడీ ఆసుపత్రుల డైరెక్టర్లతో అదనపు ఈఓ సమీక్ష

**తిరుమల మేజర్ న్యూస్:** టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి గురువారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ ఆధ్వర్యంలోని వివిధ ఆసుపత్రుల డైరెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రముఖ వైద్యులు టీటీడీ ఆసుపత్రులలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రోగులకు వైద్య సేవలు అందించే అంశంపై అదనపు ఈవో చర్చించారు. గత ఏడాది బ్రహ్మోత్సవాల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూచనల మేరకు శ్రీవారి సేవలో భాగంగా ప్రొఫెషనల్ సేవలను ప్రవేశపెట్టాలనే టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా, ముందుగా వైద్య రంగం నుండి ఈ ప్రొఫెషనల్ సేవలను ప్రారంభించడానికి అవసరమైన చర్యలను టీటీడీ ప్రారంభించింది. అందులో భాగంగా స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్వీ కుమార్, బర్డ్ డైరెక్టర్ డా. జగదీశ్, ఎస్వీసిహెచ్‌సి డైరెక్టర్ డా. శ్రీనాథ్ రెడ్డి, టీటీడీ సీఎంఓ డా. నర్మద, ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రి అధిపతి డా. రేణు దీక్షిత్ లతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ టీటీడీ ఆసుపత్రుల్లో ఉచిత సేవలు అందించదలచిన వైద్యులు ఆన్లైన్లో బుకింగ్ చేసుకునేందుకు వీలుగా ఓ ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేయాలని జిఎంఐటి ఇంచార్జ్ ఫణికుమార్ నాయుడును ఆదేశించారు. మొదటిసారి టీటీడీ ప్రొఫెషనల్ సేవలను ప్రవేశ పెడుతున్న కారణంగా గౌరవ ముఖ్యమంత్రి సూచనల మేరకు నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ఈ సమావేశంలో చీఫ్ పీఆర్వో డా. టీ.రవి, అశ్విని ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ డా. కుసుమ కుమారి, బర్డ్ మెడికల్ సూపరింటెండెంట్ డా. వెంకా రెడ్డి, స్విమ్స్ కు చెందిన డా. ఆలోక్ సచన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసిన మంత్రి పయ్యావుల కేశవ్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి విచ్చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం మర్యాద పూర్వకంగా తిరుపతి కలిశారు. ఇటీవల ప్రకటించిన జీఎస్టీ రేటు మార్పులు ఇతర ఆర్థిక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, శ్రీకాళహస్తి సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారులు భానుప్రకాశ్ రెడ్డి, కిరణ్మయి, రాష్ట్ర జిఎస్టి అదనపు సంచాలకులు నాగేంద్ర, టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు మాజీ శాసనసభ్యులు ఎన్.వెంకటేగౌడ ఆదేశాల మేరకు పలమనేరు టౌన్ కన్వీనర్ పి. హేమంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పలమనేరు అర్బన్ టవర్ క్లాక్ వద్ద రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండి సుధా, శ్రీనివాసులు రెడ్డి, సోమచంద్రారెడ్డి, చాన్మా కమల్, రెడ్డప్ప రెడ్డి, కిషోర్, ప్రసాద్ రెడ్డి,రమేష్ రెడ్డి, ఘునాథ్, నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్, కోదండరామయ్య, శ్యామ్, చలపతి రెడ్డి, మల్లికా రంగనాథం, రాజారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నరేష్, హేమంత్, ఎస్ కే ఎస్ జాఫర్, క్యూ డి ఎస్ రాజేష్, హేమంత్ యాదవ్, షరీఫ్ హైదర్, వైఎస్ఆర్పిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని గురువారం చిత్తూరు నగరం సంతపేట కరుమార్యమ్మ దేవాలయం వద్ద వైయస్ఆర్సీపీ రాష్ట్ర మొదిలార్ సంఘం అధ్యక్షుడు జ్ఞాన జగదీష్ ఆధ్వర్యంలో మిథున్ రెడ్డి ఆరోగ్యం సుఖిక్షంగా ఉండాలని గురువారం 1116 కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథ చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ విజయానంద రెడ్డి విచ్చేశారు. అనంతరం సంతపేట కూడలిలో భారీకేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. పేదలకు మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్, ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# జాతీయ మహిళా సాధికారిత సదస్సుకు అధికారులు బాధ్యతగా విధులను నిర్వర్తించాలి

**ఆంధ్రప్రదేశ్ లేజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ ఈ నెల 14, 15వ తేదీలలో జిల్లా నందు జరగనున్న జాతీయ మహిళా సాధికారిత సదస్సును విజయవంతం చేయాలి జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈనెల 14, 15వ తేదీలలో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత సదస్సుకు విధులు కేటాయించిన లైజన్ అధికారులు బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలి అని ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరము నందు జాతీయ మహిళా సాధికారత సదస్సుకు సంబంధించిన లైజన్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ శ్రీ ప్రసన్నకుమార్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ డిఆర్ఓ నరసింహులుతో కలిసి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ మాట్లాడుతూ జిల్లాలో 14,15వ తేదీల్లో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత సదస్సుకు కేటాయించిన లైజన్ అధికారులు బాధ్యతగా వారి విధులను నిర్వహించాలని తెలిపారు. ముందస్తుగా కార్యక్రమాల వివరాలను తెలుసుకుని ఉండాలన్నారు.



ప్రతి ప్రతినిధికి ఒక లైజన్ అధికారి, ప్రతి రాష్ట్రానికి ఒక నోడల్ అధికారిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 14,15వ తేదీల్లో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత సదస్సును విజయవంతం చేయాలని విధులు కేటాయించిన లైజన్ అధికారులకు సూచించారు. వివిధ రాష్ట్రాల నుండి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారని,వారికి గ్రౌండ్ రిడ్జ్, తాజ్, మానస సరోవరం, కెన్సెస్ హోటల్ నందు అకామిడేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వారికి ఎలాంటి లోటుబాట్లు లేకుండా లైజన్ అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. రైల్వే స్టేషన్, ఏయిర్పోర్ట్ నందు రిసెప్షన్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సదస్సుకు సంబంధించి కంట్రోల్ రూమ్ కూడా ఉంటుందని అన్నారు. ఈ సదస్సు ముగింపు వరకు విధులు కేటాయించిన లైజన్ అధికారులు సమయానికి అనుగుణంగా వారికి అందుబాటులో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ విఆర్ చంద్రమౌళి, తిరుపతి ఆర్‌డిఓ రామ్మోహన్, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ శివరాం నాయక్, జిల్లా అధికారులు, లైజనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశుపత్తూరు గ్రామంలో కేంద్ర బృందం పర్యటన

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని పశుపత్తూరు పంచాయతీ గ్రామాల్లో గురువారం నేషనల్ సోషల్ అసెస్మెంట్ ప్రోగ్రాం ను గ్రామీణ అభివృద్ధి శాఖ బృందం పసుపత్తూరు, గొర్రెదొడ్డి గ్రామాల్లో ఎన్టీఆర్ పింఛను పొందుతున్న వారి వివరాలు తనిఖీ చేయడం జరిగింది. తనకీ బృంద సభ్యులు హేమంత్, మోనిక, రాజేష్ లు గ్రామాల్లో పర్యటించి పెన్షన్ పొందుతున్న వారి వివరాలు సేకరించి, సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ రామక్క, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గున్నారు.



# ప్రతి ఒక్కరూ ఉద్యోగం ఇచ్చే వారిగా ఎదగాలి-సెట్విన్ సీఈఓ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ ఉద్యోగం పొందే వారు కాకుండా ఉద్యోగం ఇచ్చేవారుగా ఎదగాలని సెట్విన్ సీఈవో మోహన్ కుమార్ అన్నారు గురువారం మై భారత్ తిరుపతి మరియు చిత్తూరు ఆధ్వర్యంలో ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల మైదానంలో స్టార్ ఆఫ్ ఇండియా మీద ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సెట్విన్ సీఈఓ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పెట్టుబడి అవకాశాలను ప్రారంభించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాపార అవకాశాలను ప్రభుత్వం తరఫున అందజేసే రాయితీలను గురించి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి స్టార్ట్ అప్ సీఈవో వంశీకృష్ణ విద్యార్థులకు పరిశ్రమలకు సంబంధించి తిరుపతి జిల్లాలో ఉన్న అవకాశాల గురించి వివరించారు. ఎస్‌విసిఇ కళాశాల ఆచార్యులు డాక్టర్ గౌతమి బ్యాంకుల రాయితీలు, పూచికత్తులేని రుణాలు ఏ విధంగా పొందవచ్చుననేది వివరంగా వివరించారు. విద్యార్థి విద్యార్థులకు ఇంకువేషన్ సెంటర్స్ ఇన్వెస్టర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ స్థాపనకు సంబంధించి న వివరాలు తెలియజేశారు. వ్యాపారం మొదలు పెట్టే ముందు ఎటువంటి జాగ్రత్తలు మరియు మార్గదర్శకాలు పాటించాలో ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మునిరత్నం తెలిపారు. వ్యాపారంలో ఉండాల్సిన మెళకువలు విద్యార్థులకు తెలియజేయాలని మహర్షి అభ్యుదయ సేవా సంస్థ జ్ఞాన శేఖర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు మై భారత్ చిత్తూర్ తరఫున జిల్లా యువజన అధికారి ప్రదీప్ కుమార్ ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మై భారత్ ప్రాంతీయ గణాంకాధికారి బాబు రెడ్డి, మై భారత్ సిబ్బంది నాగరాజు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.